www.prajajwalanews.com

# ప్రజాజ్వాల
తెలుగు దినపత్రిక

RNI No.APTEL 2010/33408
ప్రజాజ్వాల
తెలుగు దినపత్రిక
విలేకరులు కావలెను
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును
చీఫ్ ఎడిటర్ మాదగారి సుగ్రీవుడు, 9441284503

మంగళవారం | 1-4-2025 | సంపుటి: 14 | సంచిక: 331 | పేజీలు : 8 | వెల : 4/- | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# పోలీసు పహారాలో హెచ్‌సీయూ

**విద్యార్థులపై అడుగడుగునా నిఘా .. ఐడీ కార్డు ఉంటేనే లోనికి అనుమతి**

**ఇద్దరు పీహెచ్‌డీ విద్యార్థులపై కేసు నమోదు**

**నేటి నుంచి అడ్మిన్ భవనం ముందు నిరవధిక నిరసన**



గచ్చిబౌలి/రాయదుర్గం: కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిపై నెలకొన్న వివాదంతో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ క్యాంపస్ అట్టుడుకిపోతోంది. క్యాంపస్ మొత్తం పోలీసు పహారాలో ఉంది. మరోవైపు ఆందోలనలు కొనసాగిస్తున్న విద్యార్థులు, మంగళవారం నుంచి పోరాటం ఉధృతం చేయాలని నిర్ణయించారు. సోమవారం సీఎం రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ దిష్టబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఇద్దరు పీహెచ్‌డీ విద్యార్థులపై కేసులు నమోదు చేసిన పోలీసులు..క్యాంపస్‌లో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేశారు. ప్రధాన రహదారి నుంచి క్యాంపస్ ప్రధాన ద్వారం వరకు స్టాపర్స్ అమర్చారు. ప్రధాన ద్వారం వద్ద యూనివర్సిటీ హాస్టళ్ల ముందు గచ్చిబౌలి పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థుల కదలికలపై నిఘా పెట్టారు. రాష్ట్ర ప్రభుత్వం టీజీఐఐసీకి కేటాయించిన స్థలంలో ఎలాంటి ఆటంకం లేకుండా పనులు సాగేలా పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు. ఇక్కడ బందోబస్తును మాదాపూర్ అడిషనల్ డీసీపీ జయరాం పర్యవేక్షిస్తున్నారు.

**ఇద్దరు విద్యార్థుల రిమాండ్**

పనులను అడ్డుకోవడం, తోపులాటకు దిగడంతో పోలీసు అధికారికి గాయాలయ్యాయంటూ టీజీఐఐసీ అధికారులు ఇచ్చిన ఫిర్యాదుతో గచ్చిబౌలి పోలీసులు హెచ్‌సీయూకు చెందిన ఇద్దరు పీహెచ్‌డి విద్యార్థులపై కేసు నమోదు చేశారు. పొలిటికల్ సైన్స్ పీహెచ్‌డీ స్కాలర్, హెచ్‌సీయూ స్టూడెంట్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ (ఎస్ఎఫ్ఐ) ఎర్రం నవీన్, కంప్యూటర్ సైన్స్ పీహెచ్‌డీ స్కాలర్, ఏబీవీపీ నాయకులు రోహిత్ బొండుగులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. వీరిపై

(మిగతా 2వ పేజీలో)



# హైదరాబాద్‌లో వాన్‌గార్డ్ తొలి జీసీసీ

**వాన్‌గార్డ్ ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

**ఈ ఏడాది చివరి నాటికి ప్రారంభం..**

**నాలుగేళ్లలో 2,300 ఉద్యోగ అవకాశాలు**

**ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో కంపెనీ ప్రతినిధుల భేటీ**

హైదరాబాద్: అమెరికాకు చెందిన ప్రతిష్టాత్మక సంస్థ 'వాన్‌గార్డ్' తొలిసారిగా భారతదేశంలో అంతర్జాతీయ సామర్థ్య కేంద్రం (గ్లోబల్ కేపబిలిటీ సెంటర్)ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేయనుంది. ఈ ఏడాది చివరిలోగా ఈ కేంద్రాన్ని హైదరాబాద్‌లో ఏర్పాటు చేయనున్నట్లు.. రానున్న నాలుగేళ్లలో 2,300 మందికి ఉపాధి కల్పించనున్నట్లు ప్రకటించింది, వాన్‌గార్డ్ దాదాపు ఐదు కోట్ల మంది పెట్టుబడిదారులతో సుమారు 10.4 ట్రిలియన్ డాలర్ల సంస్థగా కొనసాగుతోంది. వాన్‌గార్డ్ సీఈవో సలీం రాంజీ, ఐటీ డివిజన్ సీఈవో, ఎండీ నితిన్ టాండన్, మానవ వనరుల ప్రధానాధికారి జాన్ కౌచర్, జీసీసీ%-%ఇండియా వాన్‌గార్డ్ హెడ్ వెంకటేశ్ నటరాజన్‌లు సోమవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో భేటీ అయ్యారు. ముఖ్యమంత్రితోపాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రితో జరిగిన చర్చల అనంతరం వాన్‌గార్డ్ తన నిర్ణయాన్ని ప్రకటించింది. ప్రస్తుతం ప్రకటించిన ఈ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ఈ సంవత్సరం చివరి నాటికి నగరంలో

(మిగతా 2వ పేజీలో)

# కాంగ్రెస్ హామీల అమలుపై చేతులెత్తేసింది

**ఎక్కడికక్కడ ఆ పార్టీ నేతలను నిలదీద్దాం**

**కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి**



హైదరాబాద్,: రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ పార్టీ వెన్నుపోటు పొడిచిందని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయకుండా చేతులెత్తేసిందని ఆరోపించారు. ఆరు గ్యారంటీలు, హామీల అమలు కోసం కాంగ్రెసపై ఒత్తిడి తీసుకురావాలని, ఆ పార్టీ నేతలను

(మిగతా 2వ పేజీలో)



# విద్యార్థులపై లాఠీచార్జ్.. 400 ఎకరాలు అమ్మి రాష్ట్రాన్ని పాలిస్తారా?'

**::: కేంద్రమంత్రి బండి సంజయ్**



# 40 వేల ఎకరాలు అమ్ముతున్నావు.. ఆ 400 ఎకరాలు వదిలేయ్

**కాంక్రీట్ జంగిల్‌లో ఉన్న ఒకే ఒక లంగ్ స్పేస్ హెచ్‌సీయూ**

**రాహుల్‌గాంధీ ఎందుకు పట్టించుకోవడం లేదు**

**విద్యార్థులు చేస్తున్న ఆందోళనకు సంపూర్ణ మద్దతు**

**జేసీబీలు, బుల్డోజర్లు రాత్రికి రాత్రే పర్యావరణాన్ని నాశనం చేస్తున్నాయి**

**హెచ్‌సీయూ విద్యార్థులతో కలిసి మీడియాతో కేటీఆర్**

హైదరాబాద్: 40 వేల ఎకరాలను అమ్మకానికి పెట్టిన సీఎం రేవంత్‌రెడ్డి...హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాలను వదిలేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. హెచ్‌సీయూ భూములను విక్రయించొద్దంటూ విద్యార్థులు నిస్వార్థంగా చేస్తున్న ఆందోళనకు ఆయన సంపూర్ణ మద్దతు ప్రకటించారు. సోమవారం తెలంగాణభవన్‌లో కేటీఆర్ హెచ్‌సీయూ విద్యార్థులు, విద్యార్థి సంఘ నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. వందలాది మంది పోలీసులు, జేసీబీలు, బుల్డోజర్లతో వేలాది వృక్షాలను నేలకూల్చడంతోపాటు, నెమళ్లు, దుప్పులు, జింకలు, అరుదైన పక్షిజాతులను అక్కడ నుంచి తరలించే యత్నం చేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. తెలంగాణ ఉద్యమ వీరుల త్యాగాల ఫలితమే సెంట్రల్ యూనివర్సిటీ అని చెప్పారు. యూనివర్సిటీ భూములు, విద్యార్థులపై ప్రభుత్వం రాజకీయాలు చేస్తోందని ఆరోపించారు. ఆ ప్రాంతం మొత్తం కాంక్రీట్ జంగిల్‌గా మారిందని అక్కడున్న ఈ లంగ్‌స్పేస్ లేకుండా చేయడంతో జీవవైవిధ్యాన్ని దెబ్బతీస్తున్నారని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి భూములు అమ్మడం, అప్పులు తేవడమే ఎజెండాగా పనిచేస్తున్నారని విమర్శించారు. ముంబైలో 2,500 చెట్లు కొడితేనే.. పర్యావరణం నాశనమైందని గొంతు చించుకున్న రాహుల్‌గాంధీ హెచ్‌సీయూ గురించి ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. హైకోర్టులో ఇప్పటికే ఈ అంశంపై పిల్ ఉన్న నేపథ్యంలో కోర్టుకు సెలవులున్న తరుణంలో రాత్రికిరాత్రే విధ్వంసం సృష్టిస్తున్నారన్నారు. ఈ అంశంపై తమ పార్టీ ఎంపీలు రాజ్యసభలో కేంద్రాన్ని ప్రశ్నిస్తారని,

(మిగతా 2వ పేజీలో)

# అటు పుతిన్ కు, ఇటు జెలెన్ స్కీకి... ఇద్దరికీ వార్నింగ్ ఇచ్చిన ట్రంప్

**యుద్ధం ముగింపునకు తనదైన శైలిలో ప్రయత్నిస్తున్న ట్రంప్**

**ఉక్రెయిన్ లో రక్తపాతం ఆగకపోతే పుతిన్ దే బాధ్యత అని వెల్లడి**

**అదే జరిగితే పుతిన్ ను ఉపేక్షించబోనని హెచ్చరిక**

**అరుదైన ఖనిజాల ఒప్పందం నుంచి ఉక్రెయిన్ వైదొలగితే కష్టాలు తప్పవు**



రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలకడానికి తనదైన శైలిలో ప్రయత్నాలు చేస్తున్న అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు పుతిన్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీలకు కీలక సందేశాలు పంపారు. తమ మాట వినకపోతే ఉపేక్షించేది లేదన్న కోణంలో స్పష్టమైన సంకేతాలు పంపారు. యుద్ధం కొనసాగితే పుతిన్‌ను ఉపేక్షించేది లేదని, రష్యాపై భారీ సుంకాలు విధిస్తానని ట్రంప్ హెచ్చరించారు. ఉక్రెయిన్‌లో రక్తపాతం ఆగకపోతే పుతిన్‌దే బాధ్యత అని ఆయన అన్నారు. అయితే, జెలెన్ స్కీకి కూడా ట్రంప్ గట్టి హెచ్చరికలు జారీ చేశారు. ఉక్రెయిన్ ఎప్పటికీ నాటోలో చేరకూడదని, ఒకవేళ ఉక్రెయిన్ అరుదైన ఖనిజాల ఒప్పందం

(మిగతా 2వ పేజీలో)

# 'రాజీవ్ యువ వికాసం పథకం' దరఖాస్తుల గడువు పొడిగింపు



**ఏప్రిల్ 14వ తేదీ వరకు గడువు పొడిగింపు**

**పకడ్బందీగా అమలు చేయాలని భట్టి ఆదేశం**

**వీడియో కాన్ఫరెన్సులో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు, సీఎస్, పలువురు కలెక్టర్లు**

# పోలీసు పహారాలో హెచ్‌సీయూ



బీఎన్ఎస్ 329 (3), 118(1), 132, 191(3), 351(3), రెడ్ విత్ 3(5) సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. హెచ్‌సీయూలో భూముల పరిరక్షణ కోసం మంగళవారం నుంచి తరగతులు బహిష్కరించి క్యాంపస్ లోని పరిపాలనా భవనం ముందు నిరవధిక నిరసన చేపట్టాలని విద్యార్థి సంఘాలు నిర్ణయించాయి. ఈ మేరకు హెచ్‌సీయూ విద్యార్థి సంఘం ఇచ్చిన పిలుపునకు ఏఐఎస్ఏ, ఏఐఓబీసీఎస్ఏ, ఏఎస్ఏ, బీఎస్ఎఫ్, డీఎస్‌యూ, ఫ్రటర్నిటీ, ఎంఎస్ఎఫ్, పీ డీఎస్‌యూ, ఎస్ఎఫ్ఐ, ఎస్ఐఓ, టీఎస్ఎఫ్ వంటి విద్యార్థి సంఘాలు మద్దతు ప్రకటించాయి.

**ఏబీవీపీ ఆధ్వర్యంలో సీఎం శవయాత్ర**

హెచ్‌సీయూ భూములను కాపాడాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా క్యాంపస్‌లో సోమవారం సాయంత్రం రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డి శవయాత్రను నిర్వహించారు. వర్సిటీ ప్రధాన గేటు వద్ద పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఏబీవీపీ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**హెచ్‌సీయూ భూములపై తెలంగాణ ప్రభుత్వం కీలక ప్రకటన**

హైదరాబాద్: తెలంగాణలో హెచ్‌సీయూ యూనివర్సిటీ వద్ద 400 ఎకరాల భూమి అమ్మకం వ్యవహారంలో చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలో 400 ఎకరాల భూమి వివాదంపై తెలంగాణ ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. ఆ భూమి ప్రభుత్వానిదే అంటూ క్లారిటీ ఇచ్చింది. నగరంలోని హెచ్‌సీయూ వద్ద 400 ఎకరాల భూ వ్యవహారంపై ఎట్టకేలకు ప్రభుత్వం స్పందించారు. ఈ క్రమంలో..'ఆ 400 ఎకరాల భూమి ప్రభుత్వానిదే. ప్రాజెక్టులో సెంట్రల్ యూనివర్సిటీ భూమి లేదు. ఆ భూమి యజమాని తామేనని న్యాయస్థానం ద్వారా తెలంగాణ ప్రభుత్వం నిరూపించుకుంది. ప్రైవేటు సంస్థకు 21 ఏళ్ల క్రితం కేటాయించిన భూమిని న్యాయపోరాటం ద్వారా ప్రభుత్వం దక్కించుకుంది. వేలం.. అభివృద్ధి పనులు అక్కడ ఉన్న రాళ్లను దెబ్బతీయవు. అభివృద్ధికి ఇచ్చిన భూమిలో చెరువు (లేక్) లేదు సర్వేలో ఒక్క అంగుళం భూమి కూడా హెచ్‌సీయూది కాదని తేలింది అని క్లారిటీ ఇచ్చింది. అలాగే, ?విద్యార్థులను కొందరు తప్పుదోవ పట్టిస్తున్నారు అంటూ చెప్పుకొచ్చింది. మరోవైపు.. సెంట్రల్ యూనివర్సిటీలో నిరసనల్లో పాల్గొన్న విద్యార్థులపై పోలీసులు కేసులు నమోదు చేశారు. ఇద్దరు పీహెచ్‌డీ స్కాలర్స్ విద్యార్థులపై కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు. ఎర్రం నవీన్ కుమార్, రోహిత్‌పై 329(3), 118(10, 132, 191(3), 351(3) రీ/w 3(5) బీఎన్ఎస్ యాక్ట్ కింద గచ్చిబౌలి పోలీసులు కేసులు పెట్టారు.

# సన్‌రైజర్స్ ఆరోపణలపై స్పందించిన హెచ్‌సీఏ

**మ్యాచ్ పాస్‌ల కోసం ఒత్తిడి చేస్తున్నారంటూ హెచ్‌సీఏపై సన్ రైజర్స్ ఆరోపణ**

**హెచ్‌సీఏ అధ్యక్షుడు బెదిరిస్తున్నారని వెల్లడి**

**ఈ నెల 29న సన్ రైజర్స్ ఈ-మెయిల్ కు బదులిచ్చామన్న హెచ్‌సీఏ**




ఐపీఎల్ మ్యాచ్ పాస్ ల కోసం తమను ఒత్తిడి చేస్తోందంటూ హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ)పై సన్ రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీ తీవ్ర ఆరోపణలు చేయడం తెలిసిందే. హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్ మోహన్ రావు సైతం బెదిరింపులకు పాల్పడుతున్నారని సన్ రైజర్స్ తన ఈ-మెయిల్ లో పేర్కొంది. ఉప్పల్ స్టేడియంలో ఓ మ్యాచ్ సందర్భంగా వీఐపీ బాక్స్ కు తాళం వేసుకున్నారని వెల్లడించింది. ఈ నేపథ్యంలో, సన్ రైజర్స్ ఆరోపణలపై హెచ్‌సీఏ స్పందించింది. ఈ నెల 29న ఈ-మెయిల్ ద్వారా సన్ రైజర్స్ ఆరోపణలకు సమాధానం ఇచ్చామని వెల్లడించింది. సన్ రైజర్స్ ఆరోపణలు పూర్తిగా అవాస్తవం అని స్పష్టం చేసింది. హెచ్‌సీఏ అధ్యక్షుడు వ్యక్తిగతంగా టికెట్లు అడగలేదని, కేవలం క్లబ్ కార్యదర్శుల కోసమే టికెట్లు అడిగారని వివరణ ఇచ్చింది.

# ఆస్తి పన్ను వసూళ్లలో జీహెచ్ఎంసీ సరికొత్త రికార్డు




**గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 2 వేల కోట్లు దాటిన పన్ను వసూళ్లు**

**2024-25 ఆర్థిక సంవత్సరానికి 2,012.36 కోట్లు వసూలైనట్లు వెల్లడి**

**జీహెచ్ఎంసీ చరిత్రలో తొలిసారి రూ. 2 వేల కోట్లు వసూలు**

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) ఆస్తి పన్ను వసూళ్లలో ఒక మైలురాయిని చేరుకుంది. నగర పరిధిలో పన్ను వసూళ్లు ఈ రోజు రూ. 2 వేల కోట్ల మార్కును అధిగమించాయి. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను రూ. 2,012.36 కోట్లు వసూలైనట్లు జీహెచ్ఎంసీ ఒక ప్రకటనలో తెలిపింది. జీహెచ్ఎంసీ చరిత్రలో ఆస్తి పన్ను వసూళ్లు రూ. 2 వేల కోట్లు దాటడం ఇదే మొదటిసారి అని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పేర్కొంది. వన్ టైమ్ సెటిల్మెంట్ (ఓటీఎస్) పథకం ద్వారా రూ. 465.07 కోట్లు వసూలయ్యాయని వెల్లడించింది.

## తెలంగాణకు మళ్లీ వర్షాలు, 4 రోజులపాటు..



హైదరాబాద్: తెలంగాణలో భానుడి భగభగల నుంచి కాస్త ఊరట లభించనుంది. మళ్లీ వర్షాలు పడతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. భూ ఉపరితలం వేడెక్కిన ప్రభావంతో ఏప్రిల్ 1వ తేదీ నుంచి నాలుగు రోజులపాటు తేలికపాటి నుంచి ఓ మోస్తరు వానలు కురుస్తాయని తెలిపింది. రేపు రాత్రి(ఏప్రిల్ 1వ తేదీ) నుంచి మూడో తేదీ వరకు వానలు కురుస్తాయని, అయితే 4వ తేదీన వర్ష ప్రభావం తక్కువగా ఉండే అవకాశం ఉందని తెలిపింది. కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వాన పడే అవకాశమూ ఉందని హెచ్చరించింది. ఏయే జిల్లాలపై ఈ ప్రభావం ఉంటుందనే విషయంపై స్పష్టత రావాల్సి ఉంది. ఇక..వర్ష ప్రభావంతో ఏప్రిల్ 2, 3 తేదీల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు మూడు నుంచి నాలుగు డిగ్రీలు తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం స్పష్టం చేసింది. కొన్నాళ్ల కిందట అకాల వర్షాలతో తెలంగాణ వ్యాప్తంగా రైతులు తీవ్రంగా నష్టపోయిన సంగతి తెలిసిందే.

## కాంగ్రెస్ హామీల అమలుపై చేతులెత్తేసింది



ఎక్కడికక్కడ నిలదీయాలని పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. రానున్న రోజుల్లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలు నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నేపథ్యంలో స్థానిక సంస్థలు బలపడాలంటే... బీజేపీని గెలిపించాలన్న నినాదంతో స్థానిక ఎన్నికలకు వెళతామని ప్రకటించారు. బీజేపీ కార్యాలయంలో సోమవారం ఆ పార్టీ రాష్ట్ర పదాధికారుల సమావేశం జరిగింది. ఏప్రిల్ 6న పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహించాల్సిన కార్యక్రమాలు, ఏప్రిల్ 10, 11, 12 తేదీల్లో గావ్ ఛలో, బస్తీ చలో అభియాన్ కార్యక్రమాలు, స్వచ్ఛతా అభియాన్ కార్యక్రమం ద్వారా కేంద్ర పథకాల లబ్ధిదారులతో సమావేశాలు, వన్ నేషన్ - వన్ ఎలక్షన్ జనజాగరణ కార్యక్రమాలపై చర్చించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ ఎన్ని కుట్రలు చేసినా.. రెండు సీట్లను బీజేపీ గెలుచుకుందని గుర్తు చేశారు. బీజేపీ బలపడాలని, ప్రజా సమస్యలపై పోరాటాలు చేయాలని, వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటురని పేర్కొన్నారు.

## విద్యార్థులపై లాఠీచార్జ్..
## 400 ఎకరాలు అమ్మి రాష్ట్రాన్ని పాలిస్తారా?




హైదరాబాద్: తెలంగాణలో గత బీఆర్ఎస్ పాలన కంటే కాంగ్రెస్ పాలనలోనే అరాచకత్వం ఎక్కు వైందని ఆరోపించారు కేంద్రమంత్రి బండి సంజయ్. హెచ్‌సీయూలో విద్యార్థులను కొట్టడం ఎంత వరకు కరెక్ట్?. అమ్మాయిలను మెడలు పట్టుకుని లాక్కెళ్లడం దారుణం. వర్సిటీలో 400 ఎకరాలు అమ్మి రాష్ట్రాన్ని పాలిస్తారా? అని ప్రశ్నించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో విద్యార్థుల అరెస్ట్, అక్కడ ఉద్రిక్తతలపై కేంద్రమంత్రి బండి సంజయ్ స్పందించారు. తాజాగా బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ..'హెచ్‌సీయూ ఘటన వీడియోలు చూసి తెలంగాణ సమాజం బాధ పడుతుంది. దొంగతనంగా రాత్రికి రాత్రికి చెట్లు కొట్టేశారు. 400 ఎకరాలు అమ్మి రాష్ట్రాన్ని పాలిస్తారా?. వర్సిటీలో భూములు అమ్మితే కానీ కాంగ్రెస్ ప్రభుత్వం నడిచే పరిస్థితి లేదు. గజం తావు కూడా లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన చేస్తోంది. ఏబీవీపీ కార్యకర్తను పోలీస్ స్టేషన్ లోపల వేసి కొట్టారు. బీఆర్ఎస్ కంటే ఎక్కువ అరాచకం కాంగ్రెస్ చేస్తోంది. విద్యార్థులపై లాఠీఛార్జ్ చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి. విద్యా కమిషన్ పదవులు తీసుకున్న అర్బన్ నక్సల్స్ ఎందుకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించడం లేదు. భూముల వేలం ఆపాలని డిమాండ్ చేస్తున్నాం. భూములు అమ్మి పాలించమంటే ఎవరైనా పాలించగలరు. రేషన్ బియ్యానికి ఏడాదికి పది వేల కోట్ల రూపాయలు కేంద్రం కేటాయిస్తుంది. కిలోకు 40 రూపాయలు ఇస్తున్నది మోదీ ప్రభుత్వం. కిలోకి పది రూపాయలు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చి హంగామా చేస్తుంది. బీజేపీ కార్యకర్తలు రేషన్ షాపుల వద్ద ప్రజలకు అవగాహన కల్పించాలి. రేషన్ షాపుల వద్ద మోదీ ఫోటో పెట్టాలి.

## హైదరాబాద్‌లో వాన్‌గార్డ్ తొలి జీసీసీ

పనిచేయడం ప్రారంభిస్తుందని ఆ సంస్థ సీఈవో ప్రకటించారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసే ఈ జీసీసీ ఇన్నోవేషన్ హబ్‌గా పనిచేస్తుందని చెప్పారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, డేటా అనలిటిక్స్, మొబైల్ ఇంజనీరింగ్ వంటి అధునాతన సాంకేతిక రంగాల్లో అందుకు అవసరమైన ఇంజనీర్లను తక్షణమే నియమించుకోవాలనే ఆలోచనలో ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో వాన్‌గార్డ్ జీసీసీ ఏర్పాటుకు ముందుకు రావటం ఆనందంగా ఉందని అన్నారు. తెలంగాణ రైజింగ్ విజన్‌లో భాగంగా హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి జీసీసీ గమ్యస్థానంగా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. వాన్‌గార్డ్ రాకతో ప్రపంచ స్థాయిలో హైదరాబాద్ మరింత బలపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వం తరఫున తగినంత సహకారం అందిస్తామని కంపెనీ ప్రతినిధులకు సీఎం భరోసా ఇచ్చారు. తమ వినియోగదారులకు ప్రపంచస్థాయి సేవలను అందించటంతో పాటు ఏఐ, మొబైల్, క్లౌడ్ టెక్నాలజీలో ప్రతిభావంతులైన ఇంజనీర్లకు అవకాశాలు కల్పించటం తమకు సంతోషంగా ఉందని సలీం రాంజీ తెలిపారు.

## 40 వేల ఎకరాలు అమ్ముతున్నావు..
## ఆ 400 ఎకరాలు వదిలేయ్

కేంద్ర వైఖరి ఏమిటో చెప్పాలని డిమాండ్ చేస్తామన్నారు. రేవంత్‌రెడ్డి ఎన్నికలయ్యాక సెంట్రల్ యూనివర్సిటీలో ఫుట్‌బాల్ ఆడడానికి వచ్చినప్పుడే ఆ భూములపై కన్నేశారని కేటీఆర్ విమర్శించారు. విద్యార్థులను జైలుకు పంపించినట్టు చెబుతున్నారని, వారికి ఏ విధంగా న్యాయ సహాయం చేయాలో ఆలోచిస్తామన్నారు. గుంట నక్కలు అంటూ... ఆయన కామెంట్లు చేశారని, తాము ప్రవేశిస్తే ఇదంతా బీఆర్ఎస్ చేయిస్తుందని ఉద్యమాన్ని పక్కదారి పట్టిస్తారనే ఆగామని చెప్పారు. యూనివర్సిటీ పూర్వ విద్యార్థులైన భట్టి విక్రమార్క, శ్రీధర్‌బాబు అయినా జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు.

**పోరాటం చేస్తాం: విద్యార్థులు**

రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీని భయకంపితం చేస్తోందని, విద్యార్థులపై తీవ్ర బలప్రయోగం చేస్తోందని, అడ్డుకుంటున్నవారిని అదుపులోకి తీసుకుంటోందని విద్యార్థి సంఘం నాయకులు ఉమేష్ అంబేద్కర్, శరణ్య, నిహార్ సులేమాన్, త్రివేణి వాపోయారు. న్యాయపరమైన అంశాలు తర్వాత చర్చించొచ్చని ముందు పర్యావరణాన్ని కాపాడాలని, నెమళ్లు, జింకలు చేస్తున్న రోదనలు పాలకులకు వినిపించడం లేదా అని వారు ప్రశ్నించారు. ఆ భూములను కాపాడుకోవడానికి ఎంతవరకైనా పోరాడుతాం అని స్పష్టం చేశారు.

## అటు పుతిన్ కు, ఇటు జెలెన్ స్కీకి...
## ఇద్దరికీ వార్నింగ్ ఇచ్చిన ట్రంప్

నుంచి వైదొలగాలని చూస్తే కష్టాలు తప్పవని హెచ్చరించారు. ట్రంప్ వ్యాఖ్యలపై రష్యా అధ్యక్ష భవనం ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ స్పందిస్తూ, ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలికే ప్రయత్నాలు ఒక సుదీర్ఘ ప్రక్రియ అని అభివర్ణించారు. ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై నేరుగా స్పందించకుండానే, అమెరికా అధ్యక్షుడితో చర్చించడానికి పుతిన్ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారని ఆయన స్పష్టం చేశారు. "ఉక్రెయిన్ విషయంలో కొన్ని ఆలోచనలు కార్యరూపం దాల్చుతున్నాయి. కానీ, ప్రకటన చేసేంతగా ఏమీ జరగలేదు. ఈ సమస్య చాలా సంక్లిష్టమైనది, కాబట్టి ఇది చాలా కాలం పట్టే ప్రక్రియ" అని పెస్కోవ్ పేర్కొన్నారు. అమెరికాతో చర్చల విషయంలో పుతిన్ ఎప్పుడూ అందుబాటులో ఉంటారని, ట్రంప్‌తో మాట్లాడేందుకు ఆయన సిద్ధంగా ఉన్నారని ఆయన నొక్కి చెప్పారు.

## 'రాజీవ్ యువ వికాసం పథకం' దరఖాస్తుల గడువు పొడిగింపు

తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగులకు శుభవార్త తెలిపింది. ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'రాజీవ్ యువ వికాసం' పథకం దరఖాస్తు గడువును పొడిగించింది. గతంలో ఏప్రిల్ 5వ తేదీ వరకు ఉన్న గడువును ఏప్రిల్ 14 వరకు పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ పథకం అమలు తీరుపై ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులతో మాట్లాడారు. పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, పలువురు కలెక్టర్లు పాల్గొన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం కింద లబ్ధిదారులకు ప్రయోజనం చేకూర్చేందుకు ప్రభుత్వం యూనిట్ల విలువ ఆధారంగా రుణాలను మూడు కేటగిరీలుగా విభజించింది. కేటగిరీ-1 కింద రూ. 1 లక్ష, కేటగిరీ-2 కింద రూ. 2 లక్షలు, కేటగిరీ-3 కింద రూ. 3 లక్షల రుణాలను అందజేయనుండగా, వరుసగా 80 శాతం, 70 శాతం, 60 శాతం రాయితీ లభిస్తుంది.

## భారత్ పై దుందుడుకు వ్యాఖ్యలు చేసిన బంగ్లాదేశ్ తాత్కాలిక పాలకుడు మహ్మద్ యూనస్

**భారత ఈశాన్య రాష్ట్రాలపై యూనస్ వ్యాఖ్యలు**

**భారత్ లోని 7 ఈశాన్య రాష్ట్రాలకు సముద్ర తీరం లేదని వెల్లడి**

**ఆ ప్రాంతంలో తామే సముద్రానికి పరిరక్షకులమని వ్యాఖ్యలు**

**చైనా వచ్చి పెట్టుబడులు పెట్టుకోవచ్చని ఆహ్వానం**

బంగ్లాదేశ్ తాత్కాలిక పాలకుడు మహమ్మద్ యూనస్ చైనా పర్యటనలో సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈశాన్య భారతదేశంలోని ఏడు రాష్ట్రాలు భూపరివేష్టిత ప్రాంతాలని, బంగ్లాదేశ్ మాత్రమే సముద్రానికి సంరక్షకురాలు అని పేర్కొంటూ, తమ ప్రాంతంలో పెట్టుబడులు పెట్టాలని చైనాను ఆహ్వానించారు. యూనస్ వ్యాఖ్యలు భారత రాజకీయ, రక్షణ వర్గాల్లో తీవ్ర కలకలం రేపుతున్నాయి. యూనస్ మాట్లాడుతూ, "భారతదేశంలోని ఏడు రాష్ట్రాలకు సముద్ర మార్గం లేదు. ఈ ప్రాంతానికి బంగ్లాదేశ్ మాత్రమే సముద్ర సంరక్షకురాలు. కాబట్టి ఇది చైనా ఆర్థిక వ్యవస్థకు విస్తరణగా ఉపయోగపడుతుంది. ఇక్కడ వస్తువులు తయారు చేసి, చైనాకు తరలించవచ్చు. ప్రపంచంలోని ఇతర ప్రాంతాలకు కూడా ఎగుమతి చేయవచ్చు" అని అన్నారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆర్థిక సలహా మండలి సభ్యుడు సంజీవ్ సన్యాల్ ఈ వీడియోను ఎక్స్ (ట్విట్టర్)లో పంచుకుంటూ యూనస్ వ్యాఖ్యలపై ఆశ్చర్యం వ్యక్తం చేశారు. చైనా పర్యటనలో యూనస్ అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో సమావేశమయ్యారు. టీస్తా నది జలాల నిర్వహణతో సహా నదీ జలాల నిర్వహణ కోసం 50 సంవత్సరాల మాస్టర్ ప్లాన్‌ను రూపొందించాలని చైనాను కోరారు. బంగ్లాదేశ్, చైనా... యార్లంగ్ జాంగ్బో-జమునా నదిపై జల సమాచార మార్పిడికి సంబంధించిన అవగాహన ఒప్పందంపై చర్చలు జరిపాయి. మొంగ్లా పోర్ట్ ఫెసిలిటీస్ మోడరనైజేషన్ అండ్ ఎక్స్‌పాన్షన్ ప్రాజెక్ట్‌లో పాల్గొనడానికి చైనా కంపెనీలను బంగ్లాదేశ్ ఆహ్వానించింది. చిట్టగాంగ్‌లోని చైనా ఎకనామిక్ అండ్ ఇండస్ట్రియల్ జోన్‌ను అభివృద్ధి చేయడానికి చైనాతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపింది. యూనస్ వ్యాఖ్యలపై భారత రక్షణ నిపుణులు తీవ్రంగా స్పందించారు. చైనా పర్యటనలో భారతదేశ ప్రస్తావన తీసుకురావాల్సిన అవసరం లేదని అన్నారు. "మాకు కనెక్టివిటీ సమస్యలు ఉంటే, సముద్రాలకు ఎలా అనుసంధానం కావాలో మా ప్రభుత్వం చూసుకుంటుంది. కలదాన్ నది ప్రాజెక్ట్ త్వరలో పూర్తవుతుంది. సముద్రానికి సంబంధించి మాకు బంగ్లాదేశ్ అవసరం లేదు" అని అన్నారు. యూనస్ ఉద్దేశంపై అనుమానం వ్యక్తం చేస్తూ, భారతదేశంలోని ఈశాన్య రాష్ట్రాల ద్వారా నేపాల్, భూటాన్‌లకు చైనాకు బంగ్లాదేశ్ మార్గం సుగమం చేస్తుందని అన్నారు. జమ్మూలో పదవీ విరమణ చేసిన రక్షణ నిపుణుడు కెప్టెన్ అనిల్ గౌర్ మాట్లాడుతూ, బంగ్లాదేశ్ ఆర్థిక ఇబ్బందుల కారణంగానే యూనస్ చైనాను ఆశ్రయించారని అన్నారు. బంగ్లాదేశ్ ఆర్థిక వ్యవస్థ దిగజారిపోయిందని ఆయన అభిప్రాయపడ్డారు.

# సంపాదకీయం

## మెరుపు వచనకారుడు

ఇందులో విశేషం ఏమీ లేదు. ఏళ్ల తరబడి సమీక్షలు, వ్యాఖ్యానాలు, వ్యాసాలూ చూస్తూనే వున్నాం. అవి ఎక్కువగా ఒక మూసలో వుంటాయి. పాత సంప్రదాయాన్ని పట్టుకు వేలాడుతుంటాయి. కొన్ని అకడెమిక్‌గా, కొన్ని పడికట్టు పదాలతో, మరికొన్ని మొక్కుబడిగా... వచనకారుడుఒక కవిని ఎలా పరిచయం చేయాలి? ఒక కథ మీద ఎలా కామెంట్ చేయాలి? ఒక సినిమాని ఎలా సమీక్షించాలి? సాహిత్యంలోనో, సంగీతంలోనో, వ్యాపారం లోనో ప్రసిద్ధుడయిన ఒకరి గురించి చెప్పడం ఎలా?ఇందులో విశేషం ఏమీ లేదు. ఏళ్ల తరబడి సమీక్షలు, వ్యాఖ్యానాలు, వ్యాసాలూ చూస్తూనే వున్నాం. అవి ఎక్కువగా ఒక మూసలో వుంటాయి. పాత సంప్రదాయాన్ని పట్టుకు వేలాడుతుంటాయి. కొన్ని అకడెమిక్‌గా, కొన్ని పడికట్టు పదాలతో, మరికొన్ని మొక్కుబడిగా వుంటాయి. ఆ ని విజయవంతంగా బ్రేక్ చేసినవాడు తాడి ప్రకాష్.

జర్నలిస్టుగా అనుభవం, సాహిత్యాభిలాష, ఆధునికమైన చూపు %-% సంప్రదాయాన్ని బద్దలు చేయగల శక్తిని ప్రకాష్‌కి యిచ్చాయి. తెలుగులో బాగా రాయగలిగేవాళ్లు చాలామంది వున్నారు. సమర్థవంతంగా రాయగలిగేవాళ్లూ అనేకమంది వున్నారు. కానీ తాడి ప్రకాష్‌లా ఒక బ్రేక్ త్రూ సాధించినవాళ్లు అతికొద్దిమంది. ప్రకాష్ వాక్యాలు చాలా తేలిగ్గా రాసినట్టు పైకి కనిపించినా, ఆ నిర్మాణం సౌమ్యంగా, హుందాగా సాగుతూనే, చటుక్కున దూకుడుగా ఒక మాట అనడం వెనక ఒక కచ్చితమైన వ్యూహం వుంటుంది. పాజిటివ్‌గా రాసినా, నెగెటివ్‌గా రాసినా, కొన్నిచోట్ల కొంత 'అతి'గా అనిపించినా, ఆయన నిజాయితీ అక్షరాల్లో మెరుస్తూనే వుంటుంది."పొగడ పూల పరిమళమే వగరు జ్ఞాపకాల నవ్వు" అంటూ విమల కవిత్వం గురించిన ప్రకాష్ సమీక్ష విలువైనది. శ్రీశ్రీ అంతిమయాత్రపై ప్రకాష్ ఆర్టికల్ ఎప్పటికీ మరిచిపోలేం. ఐస్ బ్లాక్ మీద అచేతనంగా వున్న మహాకవి గురించి రాస్తూ, "హిమాలయాన్ని తలకింద దిండుగా పెట్టుకుని నిద్రపోతున్న అగ్నిపర్వతంలా వున్నాడు శ్రీశ్రీ" అన్నాడు ప్రకాష్. మహాకవి అంతిమ వీడ్కోలు ఆర్టికల్‌కి ప్రకాష్ పెట్టిన హెడ్డింగ్: 'శ్రీశ్రీకి అశ్రుదీపాల అల్విదా'.'మాండలికంలో మొగలాయి' నామిని అన్నా, 'సట్లెజ్ కెరటాలు పిలిచాయా బంగోరే!' అన్నా, 'ఒక బెల్జియం అద్దం' రాంభట్ల కృష్ణమూర్తి అన్నా %-% అది ప్రకాష్ మార్క్ రచన. కమ్యూనిస్టు భావజాలం వున్నవాడే అయినా, "కమ్యూ నిస్టు పార్టీలకు భవనాలు మాత్రమే మిగిలి, జనాలు దూరం అవుతున్న కాలం ఇది'' అని రాస్తాడు. నండూరి రామ్మోహన్ రావు, ఎ.బి.కె. ప్రసాద్, కె.ఎన్.వై పతంజలి లాంటి గొప్పవాళ్లతో కలిసి పనిచేసిన అనుభవాలు రాసినా, తనని తాను ప్రొజెక్ట్ చేసుకోడు.గోరటి వెంకన్న గురించి రాస్తూ, "హృదయాన్ని పాటతో నింపేవాడి గ్లాసు మాత్రం నింపగల నిమిత్తమాత్రుణ్ణి నేను" అంటాడు. ప్రొఫెసర్ సాయిబాబా గురించి రాస్తూ, "చదువూసంధ్యా లేని చవట సన్నాసులు రాజ్యమేలుతున్నపుడు, జ్ఞానకాంతులీనే ఒక యూనివర్సిటీ ప్రొఫెసర్ జైల్లో వుండటమే న్యాయం కదా" అంటాడు. జర్నలిజం, కవిత్వం, సాహిత్యం, సంగీతం, సినిమా, రాజకీయాలు, చరిత్ర.. దేని గురించి అయినా హృదయాన్ని హత్తుకునేలా చివరి వాక్యం దాకా చదివించేలా రాయగలగడం సామాన్య విషయం కాదు. సున్నితమైన, కవితాత్మకమైన ప్రకాష్ వచనం చదువుకోవడం ఒక మంచి అనుభవం. అందులోని వ్యంగ్యమూ, ఎకసెక్కమూ గిలిగింతలు పెడతాయి.'ఉదాత్తమైన అక్రమ ప్రేమ' అనే శీర్షికతో జాతీయ, అంతర్జాతీయ సినిమాల గురించి ఒక సిరీస్ రాశాడు. భూమిక, పరోమా, ఆస్తా, సమ్మర్ ఆఫ్ 42, శోభ%-% బాలూ మహేంద్ర ఎఫైర్ గురించిన వ్యాసాలు చదివి తీరవలసినవి. పెళ్లయిన స్త్రీ మరొకతనితో ప్రేమలో పడడం అనేది వీటి థీమ్. ఇందులో భాగంగానే నటి ఇంగ్రిడ్ బెర్గ్‌మన్ భర్త, గ్రేట్ ఇటాలియన్ డైరెక్టర్ రోబర్టో రోసాలినిని, బెంగాలీ బ్యూటీ సోనాలి ప్రేమకథ తెలుగులో మొదటిసారి రాసింది ప్రకాష్ మాత్రమే. అలాగే, చేగువేరాని పాతిపెట్టిన ప్రాంతాన్ని 30ఏళ్ల తర్వాత డిస్కవర్ చేసిన ప్రఖ్యాత అమెరికన్ జర్నలిస్టు జాన్ లీ ఆండర్సన్ గురించి మొదటిసారి మనకి తెలియజేసిన వాడూ ఈ ఉత్తమ జర్నలిస్టే.

తెలుగు సాహిత్యంలో కె.ఎన్.వై పతంజలి ప్రాధాన్యం గురించీ, తెలుగు కళకి ఆర్టిస్ట్ మోహన్ కాంట్రిబ్యూషన్ గురించీ, తెలుగు సాహిత్య విమర్శని పదునుపెట్టిన రాచమల్లు రామచంద్రారెడ్డి కృషి గురించీ ప్రకాష్ వ్యాసాలు మళ్లీమళ్లీ చదువుకునేలా వుంటాయి. సొలోమోన్ విజయ్ కుమార్ 'మునికాంత పల్లె కథలు' చదివి, "ఏం రాశావ్ రా నా కొడకా" అని ప్రకాష్ దురుసుగా అనడం సంప్రదాయ పద్ధతిని బద్దలుకొట్టడానికే. 'నల్ల వంతెన' కథలు రాసిన నాగేంద్ర కాశీని, 'మైరావణ' రాసిన యువ రచయిత ప్రసాద్ సూరినీ భుజంతట్టి ప్రోత్సహించడం ప్రకాష్ ఎంతో బాధ్యతతో చేసిన పని.

'సాహిత్యంలో స్త్రీ సాహసం' అంటూ ఇప్పటి రచయిత్రుల గురించిన వ్యాసం ప్రకాష్ ఇప్పటికీ విస్తృతంగా చదువుతున్నాడనడానికి ఒక నిదర్శనం.'అనుభూతి గీతమై విరబూసిన వెన్నెల' అంటూ ఖదీర్ బాబు జ్ఞాపకాలకు ప్రకాష్ రాసిన ముందు మాట దాదాపు కవిత్వమే. చేరా, మద్దుకూరి చంద్రం, వేగుంట మోహన్ ప్రసాద్ గురించి రాసినా, అరుణ్ సాగర్, కలేకూరి ప్రసాద్, పైడి తెరేష్ బాబు గురించి రాసినా ఆప్యాయత నిండిన ఆ అక్షరాల్లో ఒక ప్రత్యేక ఆకర్షణ వుంటుంది. విశ్వనాథ, పెద్దిభొట్ల, బంగోరె, కేశవరెడ్డి, గుడిహాళం రఘునాథం లాంటి మహానుభావుల గురించి ప్రకాష్ గాఢమైన అనుభూతితో, ఒక ఉద్వేగంతో రాసే మాటలు కంటతడి పెట్టిస్తాయి. జర్నలిస్టుగా ప్రకాష్ 40 ఏళ్ల అనుభవాలూ, జ్ఞాపకాలతో మూడేళ్ల క్రితం వచ్చిన 'ఏలూరురోడ్ ఆత్మగీతం' పుస్తకం జనాదరణ పొందింది. ప్రకాష్ వ్యాసాలతో రెండో పుస్తకం 'ఖైరతాబాద్ చౌరస్తా' త్వరలోనే రాబోతోంది.

-ఎడిటర్

## మరణించినా బతికించొచ్చు

మరణంతో అంతా అయిపోయినట్టేనా? జీవితానికి ముగింపేనా?.. కానే కాదని, మరణాన్ని వెనక్కి తిప్పవచ్చని చెబుతున్నారు న్యూయార్క్ యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ ఆఫ్ మెడిసిన్ సామ్ పార్నియా. గుండె, ఊపిరితిత్తులు పాడైపోయిన వారికి చికిత్సను అందించే ఎక్మా యంత్రంతో కొన్ని ఔషధాల సమ్మేళనాన్ని ఉపయోగించి 'పోయిన ప్రాణాన్ని' తిరిగి నిలబెట్టవచ్చని ఆయన పేర్కొంటున్నారు. ఎపినెఫ్రిన్, మధుమేహ చికిత్సలో వినియోగించే మెట్‌ఫార్మిన్, విటమిన్ సీ, వాసోప్రెసిన్, సప్లిమెంట్ సల్‌బుటమైన్.. వీటిని తగుపాళ్లలో కలిపి ఎక్మా మెషిన్‌తో కలిపి అందిస్తే.. గుండె స్తంభించిన వారిలో కూడా తిరిగి జీవం పోయవచ్చని సామ్ తెలిపారు. ప్రయోగశాలలో జంతువుల మీద తాము జరిపిన ప్రయోగాల్లో ఇది సాధ్యమైందన్నారు. 'మనిషి మరణించిన తర్వాత శరీరంలోని కణాలన్నీ వెంటనే చచ్చుబడిపోవు. దానికి కొంత సమయం పడుతుంది. మెదడు కూడా కొన్ని రోజులపాటు సజీవస్థితిలో ఉంటుంది. దీనిని సైన్స్ ఇప్పటికే నిరూపించింది. మేం జరిపిన కొన్ని పరిశోధనల్లో.. గుండెపోటుకు గురైన వ్యక్తుల్లో గుండె కొట్టుకోవటం మానేసిన తర్వాత కూడా దాదాపు గంటపాటు జ్ఞాపకాలు పదిలంగా ఉండటం గమనించాం. వారి మెదడు పనితీరును పరిశీలించినప్పుడూ ఇది నిజమేనని తేలింది' అని సామ్ వివరించారు. మరణానికి గురైన వ్యక్తి శరీర కణాల్లో జీవక్రియలు పూర్తిగా నిలిచిపోనంత వరకూ ఆ వ్యక్తిని బతికించవచ్చని సామ్ పేర్కొన్నారు.

## మయన్మార్ భూకంపం.. 334 అణుబాంబులతో సమానం



మయన్మార్‌లో శుక్రవారం జరిగిన భారీ భూకంపం అణుబాంబులకు సమానమైన శక్తిని ప్రదర్శించింది. భవనాలు పూర్తిగా ధ్వంసం అవడం వల్ల మరణాల సంఖ్య 2972కి చేరుకుంది మయన్మార్‌లో శుక్రవారం సంభవించిన భారీ భూకంపం, తదనంతర ప్రకంపనలు అత్యంత తీవ్రత ఉన్నాయని అమెరికాకు చెందిన జియాలజిస్టు జెస్ ఫీనిక్స్ వెల్లడించారు. ఈ తీవ్రత 334 అణుబాంబుల విధ్వంసంతో సమానమని పేర్కొన్నారు. భూగర్భంలో భారత-యురేషియన్ టెక్టానిక్ ఫలకాలు ఢీకొనడం వల్ల.. మయన్మార్‌లోని స్ట్రైక్‌స్లిప్ కేటగిరీకి చెందిన 'సగైంగ్ ఫాల్ట్' వద్ద రాబోయే కొన్ని నెలల పాటు తదనంతర ప్రకంపనలు(ఆఫ్టర్ షాక్స్) వచ్చే ప్రమాదముందని ఆమె హెచ్చరించారు. ఆదివారం రాత్రి కడపటి వార్తలందేసరికి మయన్మార్ భూకంప మృతుల సంఖ్య 2,972కు చేరుకున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. క్షతగాత్రుల సంఖ్య 3,122గా ఉన్నట్లు తెలిపాయి. శిథిలాలను తొలగిస్తున్న కొద్దీ.. మరణాల సంఖ్య పెరుగుతోందని చెప్పాయి. కాగా.. అంతర్యుద్ధం కారణంగా ఆంక్షలు కొనసాగుతుం డడంతో.. సహాయక చర్యలకు తీవ్ర ఆటంకాలేర్పడుతున్నాయి. భవనాల శిథిలాలను తొలగించి, ఒక్కో మృతదేహాన్ని వెలికితీయడానికి 2 నుంచి 8 గంటల సమయం పడుతున్నట్లు రెస్క్యూ బృందాలు చెబుతున్నాయి. శుక్రవారం నాటి భారీ భూకంపం తర్వాత కూడా మయన్మార్ పౌరులు అనుక్షణం భయంభయంగా గడుపుతున్నారు. ఇక్కడ తదనంతర ప్రకంపనలు కూడా తీవ్రంగానే ఉంటున్నాయి. శుక్రవారం తొలి భూకంప తీవ్రత 7.7గా నమోదవ్వగా.. ఆ తర్వాత వరుసగా 3.3-4.7 మధ్య, శనివారం 3.8-4.7 మధ్య తీవ్రతతో ప్రకంపనలు వచ్చాయి. ఆదివారం ఉదయం మండలే నగరానికి 28 కిలోమీటర్ల దూరంలో 5.1 తీవ్రతతో భూమి కంపించింది. మరిన్ని భూకంపాలు రావొచ్చనే వార్తల నేపథ్యంలో మయన్మార్ పౌరులు రోడ్లపైనే ఉంటున్నారు. మాండలే కేంద్రంగా భూకంపం సంభవించినా.. పర్వతప్రాంతం సికాయ్ దారుణంగా దెబ్బతిన్నట్లు స్థానికులు చెబుతున్నారు. 80% పట్టణం ధ్వంసమైపోయిందని, మిగతా 20% కూడా పాక్షికంగా భూకంప ప్రభావిత ఇళ్లతో మిగిలిపోయిందని పేర్కొన్నారు. సెనేట్ ప్రతినిధి కమిటీ కార్యదర్శి మావో ఝూవోటియాన్ కూడా ఈ విషయాన్ని ధ్రువీకరిస్తూ ఓ ప్రకటన చేశారు. రెబల్స్ ప్రభావం ఎక్కువగా ఉండడంతో తమకు మానవతాసాయం అందడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. చాలా చోట్ల పౌరులే వట్టి చేతులతో శిథిలాలను తొలగించి, తమవారి కోసం వెతుకుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటి వరకు వెలికితీసిన 183 మృతదేహాలను ఆదివారం సామూహికంగా ఖననం చేసినట్లు సికాయ్‌లోని ఓబో హెల్త్ అండ్ రెస్క్యూ టీమ్ బృందం సభ్యుడొకరు తెలిపారు.సహాయక చర్యల్లో ఆటంకాలు. .మయన్మార్‌లో భూకంప సహాయక చర్యలు మందకొడిగా సాగుతున్నాయి. ఇందుకు అనేక కారణాలున్నాయి. రోడ్లు, వంతెనలు దెబ్బతినడంతో సహాయక బృందాలు భూకంప ప్రభావిత ప్రాంతాలకు చేరుకోవడంలో ఆలస్యమవుతోంది. రెబల్స్ ఉంటున్న ప్రాంతాలకు దారి తీసే రహదారుల్లో మిలటరీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల వద్ద సహాయక బృందాలను అడ్డుకుంటున్నారని, అక్కడి సైనికులకు ఉన్నతాధికారుల నుంచి స్పష్టమైన ఆదేశాలు వచ్చాకే, సహాయక సిబ్బందిని అనుమతిస్తున్నారని ఓ వార్తా సంస్థ వెల్లడించింది. మయన్మార్‌లో కమ్యూనికేషన్ పూర్తిగా దెబ్బతిన్న నేపథ్యంలో స్టార్‌లింక్ ద్వారా ఇంటర్నెట్ సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు స్పేస్‌ఎక్స్ చీఫ్ ఎలాన్‌మస్క్ ఎక్స్‌లో పోస్టు చేశారు. మయన్మార్‌లోని సైనిక సర్కారు అనుమతిస్తే.. వెంటనే చర్యలను ప్రారంభిస్తామని తెలిపారు. భూప్రకోపానికి గురైన మయన్మార్‌ను ఆదుకునేందుకు భారత్ 'ఆపరేషన్ బ్రహ్మ'ను ప్రారంభించింది. ఇదిలా ఉండగా, భూకంపం కారణంగా థాయ్‌లాండ్‌లో కుప్పకూలిన 33 అంతస్తుల భవనంలో చిక్కుకున్న వారిపై ఆశలు ఆవిరవుతున్నాయని బ్యాంకాక్ పోలీసులు తెలిపారు. ఇప్పటి వరకు బయటకు తీసిన వారిలో ఎవరూ ప్రాణాలతో లేరని గుర్తుచేశారు. శిథిలాలను పూర్తిగా తొలగించడానికి కనీసం రెండు నెలల సమయం పడుతుందని అంచనా వేశారు. ఇప్పటి వరకు 18 మంది చనిపోయినట్లు పేర్కొన్న పోలీసులు.. ఇంకా 82 మంది గల్లంతైనట్లు వివరించారు. మాండలేలోని దక్షిణ, లాంగికాన్ శ్మశాన వాటికల్లో ఆదివారం విపరీతమైన రద్దీ నెలకొంది.

## రంజాన్ పండుగ రోజే లష్కరే తోయిబా అగ్రశ్రేణి ఫైనాన్షియర్ హత్య



ఇవాళ హత్యకు గురైన రెహ్మాన్.. 'లష్కరే తోయిబా' ఉగ్రవాద సంస్థకు ప్రముఖ ఫైనాన్షియర్. వివిధ దేశాలనుంచి డబ్బులు కలెక్ట్ చేసి హై కమాండ్‌కు పంపడమే రెహ్మాన్ ప్రధాన పని. పాకిస్తాన్లో కరుడుగట్టిన ఉగ్రవాది హాఫీజ్ సయీద్ సన్నిహిత టెర్రరిస్టులు ఒక్కక్కరుగా లేచిపోతున్నారు. పాకిస్తాన్‌లో వీళ్లని పిట్టల్ని కాల్చినట్టు కాల్చి చంపేస్తున్నారు.ఇటీవలే హాఫీజ్ సన్నిహితుడైన ఖతల్ తుపాకీ గుళ్లకి చినిపోగా, ముస్లింల పెద్ద పండుగ రంజాన్ పర్వదిన వేళ మరో టెర్రరిస్ట్ అబ్దుల్ రెహ్మాన్ కూడా గన్ షాట్స్‌కి చచ్చిపోయాడు. ఈ దాడి మొత్తం సీసీటీవీల్లో రికార్డ్ అయింది. ఇక, ఇవాళ చనిపోయిన రెహ్మాన్ లష్కరే తోయిబా ఉగ్రవాద సంస్థకు ప్రముఖ ఫైనాన్షియర్. ఆ ఉగ్ర సంస్థకు వివిధ దేశాల నుంచి డబ్బులు కలెక్ట్ చేసి హై కమాండ్‌కు సొమ్ములు పంపడమే రెహ్మాన్ ప్రధాన బాధ్యత. దీంతో ఇతన్ని అనేక దేశాలు ఉగ్రవాదిగా గుర్తించాయి. 'ఈద్-ఉల్-ఫితర్' రోజున, లష్కరే తోయిబా (%బామ%) అగ్రశ్రేణి ఫైనాన్షియర్ అయిన రెహ్మాన్ మరణవార్త లక్షరే తోయిబాను కలవరపాటుకు గురిచేసే అంశం. పాకిస్తాన్‌లోని కరాచీలో గుర్తు తెలియని వ్యక్తులు రెహమాన్‌ను కాల్చి చంపారు. ఇద్దరు దుండగులు బైక్‌పై వచ్చి ఒక దుకాణంలో నిలబడి ఉన్న రెహమాన్‌పై కాల్పులు జరిపారు. ఇవాళ పట్టపగలు ఈ హత్య జరిగింది. కాల్చి చంపి అక్కడి నుండి పారిపోతున్న దుండగుల కదలికలు సీసీటీవీల్లో రికార్డయ్యాయి. ఈ దృశ్యాలు సోషల్ మీడియాలో కూడా వైరల్ అవుతున్నాయి. కాగా, ప్రస్తుతం కరాచీలో ఒక బిగ్ డాన్‌గా తన ప్రాభవాన్నిచూపుతున్న రెహ్మాన్ గతంలో పాకిస్తాన్, భారతదేశంలో జరిగిన వివిధ ఉగ్రదాడుల్లో పాల్గొన్నాడు. ఎల్ఇటి నిధుల సేకరణ కార్యకలాపాలకు కేంద్ర స్థానం ఇతనే. వివిధ ప్రాంతాల నుండి నిధుల సేకరణదారులు తాము సేకరించిన మొత్తాలను రెహ్మాన్‌కు తీసుకువచ్చేవారని, వాటిని అతను గ్రూప్ ఉన్నతాధికారులకు చేరవేస్తాడని నివేదికలు చెబుతున్నాయి. రహ్మాన్ లోతైన సంబంధాలు, నిధుల నిర్వహణలో కీలక పాత్ర, అతన్ని లష్కరే తోయిబాలో కీలకమైన వ్యక్తిగా మార్చాయని నివేదికలు చెబుతున్నాయి.ఇదిలా ఉంటే, మార్చి 16న పాకిస్తాన్‌లో హాఫీజ్ సయీద్ మరో సన్నిహితుడైన అబూ ఖతల్‌ని చంపేశారు. ఖతల్ సింధీ అని కూడా పిలువబడే ఖతల్.. 2017 రియాసి బాంబు పేలుడు, జమ్మూ కాశ్మీర్‌లో యాత్రికులతో వెళుతున్న బస్సుపై 2023లో జరిగిన దాడితో సహా అనేక ఉన్నత స్థాయి దాడులలో పాల్గొన్నాడు. ఖతల్ హత్య కూడా పాకిస్తాన్‌లోనే జరిగింది. తన వాహనంలో ప్రయాణి స్తుండగా ఇద్దరు గుర్తు తెలియని దుండగులు ఖతల్‌ని కాల్చి చంపారు. రెహ్మాన్ మరణంతో అతని కదలికల్ని చాలా సంవత్సరాలుగా ట్రాక్ చేస్తున్న భారత ఏజెన్సీల సుదీర్ఘ వేటకు ముగింపు దొరికింది. ఇండియా, పాకిస్తాన్‌లలో ఉగ్రవాదదా డులకు ప్రణాళికలు వేయడంలో, వాటిని అమలు చేయడంలో ఖతల్ చురుకైన పాత్ర పోషించే వాడు. దీంతోనే ఖతల్‌ను భారతదేశం మోస్ట్-వాంటెడ్ జాబితాలో పెట్టింది.

## అమెరికాతో సై అంటే సై అంటున్న ఇరాన్ .. దాడుల కోసం మిస్సైల్స్ రెడీ



డొనాల్డ్ ట్రంప్ వైమానిక దాడులు చేస్తామంటూ హెచ్చరించడంతో అప్రమత్తమైన ఇరాన్ తన మిస్సైళ్లను రెడీ చేసుకుంది. ప్రపంచవ్యాప్తంగా అమెరికా స్థావరాలను టార్గెట్ చేసేలా క్షిపణులను ఇరాన్ సిద్ధం చేసుకున్నట్టు టెహ్రాన్ టైమ్స్ అనే పత్రిక పేర్కొంది. మధ్యప్రాచ్యంలో మళ్లీ ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. అణ్వాయుధ అభివృద్ధి కట్టడి ఒప్పందంపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇచ్చిన వార్నింగ్‌తో అప్రమత్తమైన ఇరాన్.. ప్రతిదాడుల కోసం మిసైల్స్ రెడీ చేసుకుంటోందని టెహ్రాన్ టైమ్స్ పత్రిక సంచలన కథనాన్ని ప్రచురించింది. అమెరికాకు సంబంధించిన ప్రాంతాలను చేరుకునే సామర్థ్యం ఈ మిసైల్స్‌కు ఉందని పేర్కొంది.దేశ వ్యాప్తంగా పలు ప్రాంతాల్లోని భూగర్భ కేంద్రాల్లో ఇరాన్ మిలిటరీ మిసైల్స్‌ను రెడీ చేసుకుంది. వైమానిక దాడులను తట్టుకునేలా ఏర్పాట్లు చేసింది. ప్రపంచవ్యాప్తంగా అమెరికాకు చెందిన స్థావరాలను టార్గెట్ చేసే సామర్థ్యం ఈ మిసైల్స్‌కు ఉన్నట్టు టెహ్రాన్ టైమ్స్ పేర్కొంది.ఆదివారం డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటన మధ్యప్రాచ్యంలో కలకలానికి దారి తీసిన విషయం తెలిసిందే. అణ్వాయుద్ధ అభివృద్ధి కట్టడి కోసం ఒప్పందంపై ఇరాన్ సంతకం చేయకపోతే వైమానిక దాడులు కూడా చేసేందుకు వెనకాడబోమని డొనాల్డ్ ట్రంప్ గట్టి వార్నింగ్ ఇచ్చారు. చర్చల కోసం ఇరాన్‌కు లేఖ కూడా రాసినట్టు చెప్పారు. ఇరాన్ మునుపెన్నడూ చూడని రీతిలో బాంబు దాడులు ఉంటాయని అన్నారు. మరింత కఠినమైన ఆర్థిక ఆంక్షలు కూడా విధిస్తామని హెచ్చరించారు. దీంతో, అమెరికా దాడులను ప్రతిఘటించేందుకు ఇరాన్ కూడా సిద్ధమైంది.2015లో ఇరాన్‌తో అమెరికా కుదుర్చుకున్న జీసీపీఓఏ ఒప్పందం నుంచి ట్రంప్ 2018లో వైదొలగిన విషయం తెలిసిందే. ఇరాన్ అణ్వాయుధ అభివృద్ధిపై కఠిన ఆంక్షలకు అంగీకరించినందుకు ఇరాన్‌కు ఆర్థిక ఆంక్షల నుంచి విముక్తి కల్పిస్తూ అమెరికా అప్పట్లో ఒప్పందం చేసుకుంది. కానీ ట్రంప్ రాకతో పరిస్థితి తారుమారైంది.ఇక తాజా ఉదంతంలో ట్రంప్ ఇరాన్‌తో చర్చలకు తాము సుముఖంగానే ఉన్నట్టు పేర్కొన్నారు. కానీ ట్రంప్ ఆఫర్‌ను ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియన్ తోసిపుచ్చారు. అమెరికాతో నేరుగా చర్చలు ఉండవని చెప్పిన ఆయన.. ఒమాన్ మధ్యవర్తిత్వం ద్వారా పరోక్ష చర్చలకు సమ్మతమేనని పేర్కొన్నారు."పరోక్ష పద్ధతుల్లో చర్చలు కొనసాగొచ్చని ఇరాన్ సుప్రీం లీడర్ ఇప్పటికే స్పష్టం చేశారు. మాకు చర్చలను కాదనే ఉద్దేశం లేదు. అయితే, మా పట్ల అన్యాయవైఖరే ఇబ్బందులకు కారణమవుతోంది. ఈ అంశంలో నిర్ణయాలకు సంబంధించి విశ్వసనీయతను పునరుద్ధరించగలమని వారు నిరూపించాలి. ఇది జరగాలని నేను కోరుకుంటున్నాను" అని ఇరాన్ అధ్యక్షుడు అమెరికాను ఉద్దేశించి అన్నారు.

## ఛీ అందరూ భయంతో చస్తుంటే.. ఎంతకు తెగించార్రా..



మయన్మార్‌లో వచ్చిన భూకంపాల కారణంగా బ్యాంకాక్‌లో భూప్రకంపనలు వచ్చాయి. పెద్ద పెద్ద బిల్డింగులు కూలిపోయాయి. వాటిలో నిర్మాణంలో ఉన్న 30 అంతస్తుల బిల్డింగ్ కూడా ఉంది. పోలీసులు దీనిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. శుక్రవారం మధ్యాహ్నం మయన్మార్‌లో రెండు వరుస భూకంపాలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ భూకంపం కారణంగా బ్యాంకాక్‌లో భూప్ర కంపనలు వచ్చాయి. భూప్రకంపనల కారణంగా నిర్మాణంలో ఉన్న ఓ పెద్ద బిల్డింగ్ కుప్పకూలింది. ఈ నేపథ్యంలోనే నలుగురు చైనా వ్యక్తులు కూలిపోయిన బిల్డింగ్‌లోకి ప్రవేశించారు. అక్కడ ఉన్న కొన్ని విలువైన డాక్యుమెంట్లను తీసుకెళ్లడానికి ప్రయత్నించారు. వీరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. స్టేషన్‌కు తరలించి విచారిస్తున్నారు. వీళ్లకు ఆ కుప్పకూలిన బిల్డింగ్‌కు సంబంధం ఏంటంటే.. కూలిపోయిన 30 అంతస్తుల బిల్డింగ్‌ను చైనాతో సంబంధాలు ఉన్న ఓ కన్‌స్ట్రక్షన్ కంపెనీ నిర్మిస్తోంది. భూప్రకంపనలు రాగానే ఆ బిల్డింగ్ సెకన్లలో కుప్పకూలింది.పోలీసులు బిల్డింగ్ కూలిపోవటంపై సదరు కంపెనీపై కేసు నమోదు చేశారు. ప్రస్తుతం కేసుకు సంబంధించి దర్యాప్తు జరుగుతోంది. పట్టుబడిన వారు ఆ కంపెనీలోనే పని చేస్తున్నారు. ఆ నలుగురిలో కంపెనీ ప్రాజెక్టు మేనేజర్ కూడా ఉన్నాడు. మిగిలిన ముగ్గురు సబ్ కాంట్రాక్టర్లు. డాక్యుమెంట్లను కాపాడుకోవడానికే లోపలికి వెళ్లినట్లు వారు పోలీసులకు తెలిపారు. ఆ డాక్యుమెంట్లు ఉంటేనే ఇన్సురెన్స్ క్లైమ్ చేసుకోవడానికి ఉంటుందని అన్నారు. పోలీసులు వారిని విచారించిన తర్వాత తాత్కాలికంగా వదిలిపెట్టేశారు. వారిపై లీగల్ యాక్షన్ తీసుకోవడానికి సిద్ధమయ్యారు.వరుస భూకంపాల కారణంగా మయన్మార్ శవాల దిబ్బగా మారిపోయింది. దాదాపు 3 వేల మంది మరణించారు. మరో 3 వేల మంది తీవ్రంగా గాయపడ్డారు. శిథిలాలను తొలగిస్తున్న కొద్దీ చనిపోయిన వారి శవాలు బయటపడుతూనే ఉన్నాయి. అంత్యర్యుద్ధం కారణంగా ఆంక్షలు ఉండటంతో.. ఒక్కో శవాన్ని బయటకు తీయడానికి 2 నుంచి 8 గంటలు పడుతోంది.

## శ్రీరామ్ నగర్‌లో ఘనంగా రంజాన్ పండుగ సంబరాలు

### -సర్వర్ భాయ్ ఆహ్వానంతో రంజాన్ వేడుకల్లో పాల్గొన్న రావుల శేషగిరి



**కుత్బుల్లాపూర్, ప్రజాజ్వాల:**
గాజులరామారం డివిజన్ శ్రీరామ్ నగర్ లో రంజాన్ పండుగ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సర్వర్ భాయ్ ఆహ్వానం మేరకు రంజాన్ వేడుకల్లో స్థానిక కార్పొరేటర్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీజేపీ నాయకులు రావుల శేషగిరి పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. వారితో పాటు బిఆర్ఎస్ పార్టీ గాజులరామారం డివిజన్ అధ్యక్షులు విజయ్ రామిరెడ్డి, స్థానిక నాయకులు సింగారం మల్లేష్, అజయ్ ప్రసాద్, నందు, చిన్న, సీనియర్ జర్నలిస్ట్ సుగ్రీవుడు ముదిరాజ్ తదితరులు పాల్గొని రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## మైనారిటీ సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన రావుల శేషగిరి








**కుత్బుల్లాపూర్, ప్రజాజ్వాల:**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో గాజులరామారంలో రంజాన్ పండుగ సందర్భంగా డివిజన్ పరిధిలోని మైనార్టీ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి. అనంతరం డివిజన్ పరిధిలో గల నవాబు నివాసంలో ఏర్పాటు చేసిన విందుకు జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ సిఐ నరసింహ డిఐ అంజయ్యతో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అంజన్ గౌడ్, హాసన్ ఖాన్, సతీష్,రవికాంత్, ఆంజనేయులు, సింగారం మల్లేష్, తారా సింగ్, బాల్ రెడ్డి, జగదీశ్వర్, పత్తి శ్రీను, గోపాలకృష్ణ, రాజేందర్ రెడ్డి, లాల్ మహమ్మద్, తిరుపతి యాదవ్, చందు ముదిరాజ్, భరత్ కుమార్, అబ్బు బాయ్, రెహమాన్, రవి, మహేష్, శివ నాయక్, భాస్కర్, సంతోష్, జాఫర్, ముస్లిం సోదరులు వివిధ కాలనీల బస్తీల నాయకులు పాల్గొన్నారు.

## నిజాంపేట్ లో ఘనంగా రంజాన్ వేడుకలు





**కుత్బుల్లాపూర్, ప్రజాజ్వాల:**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిజాంపేట్ ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలో చైర్మన్ సయ్యద్ సలీమ్, అధ్యక్షులు ఖాన్, ఉపాధ్యక్షులు ఎండీ అంజద్ ఆహ్వానం మేరకు ప్రత్యక పార్థనలో పాల్గొన్నారు. ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి, నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, కోలన్ జీవన్ రెడ్డి, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## మారుతీ ఎలైట్ వాసుల సమస్యలు పరిష్కరిస్తాం

### కొలన్ హన్మంత్ రెడ్డి, కొలన్ శ్రీనివాస్ రెడ్డి





**నిజాంపేట్, ప్రజాజ్వాల:**
ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకెళ్తుందని, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ జర్నలిస్ట్ కాలనీ మారుతీ ఎలైట్ వాసుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అన్నారు. గత వారం క్రితం మారుతీ ఎలైట్ లో మౌళిక సదుపాయలు సరిగా లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్ ఎం సి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డిలతో పాటు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి దృష్టికి కాలనీ వాసులు తీసుకువెళ్లారు. సోమవారం కాలనీకి వెళ్ళి పరిశీలించిన నాయకులు వారి సమస్యపై సానుకూలంగా స్పందించి కమీషనర్ తో మాట్లాడారు. కాలనీలో సమస్యలను త్వరగా పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ టేకుల ప్రవీణ్ రెడ్డి, కోలన్ జీవన్ రెడ్డి, ఏనుగుల మధుసూదన్ రెడ్డి, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## తెలంగాణ జర్నలిస్టు సమ్మేళనం గోడ పత్రిక ఆవిష్కరణ



**హైదరాబాద్, ప్రజాజ్వాల:**
తెలంగాణ జర్నలిస్టు ఫ్రంట్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 13న సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన జర్నలిస్టుల ఆత్మీయుల సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ జర్నలిస్టు ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు మోహన్ బైరాగి, ఓయూ జేఏసీ నాయకులు దరువు అంజన్న, కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకన్నలు తెలిపారు. గత ప్రభుత్వం ఆధ్వర్యంలో తెలంగాణ జర్నలిస్టుల సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైందని తెలంగాణ జర్నలిస్టు ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు మోహన్ బైరాగి ఆరోపించారు. సోమవారం కూకట్ పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం వాల్ పోస్టర్ ను ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి జేఏసీ నాయకులు దరువు అంజన్న చేతులమీదుగా గోడ పత్రికను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన హామీలు అక్రిడేషన్ కార్స్, హెల్త్ కార్డ్స్, ఇంటి స్థలాలు, జర్నలిస్టుల టవర్స్ వంటి హామీలు తుంగలో తొక్కారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏడాది దాటిన ఇప్పటివరకు జర్నలిస్టులను పట్టించుకోవడంలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మహాజన వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కో కన్వీనర్ డప్పు రామస్వామి, తెలంగాణ కేబుల్ చానల్స్ రిపోర్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆనందరావు, కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ సలదారులు కిషోర్ చారి, కోశాధికారి నగేష్, జాయింట్ సెక్రెటరీ సుజాత, సభ్యులు మహేష్ చారి, కరుణ కుమార్, హేమంత్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ ఈటెల రాజేందర్ సమక్షంలో బిజెపిలో చేరికలు



**కుత్బుల్లాపూర్,ప్రజాజ్వాల:**
మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏళ్ళు తిరుపతి రెడ్డి అతని తనయుడు ఏళు ళ్ళ వరప్రసాద్ రెడ్డి ( సెయింట్ మేరీస్ సెంట్రల్ స్కూల్ డైరెక్టర్ ) సోమవారం మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్ మాజీ జిల్లా అధ్యక్షులు విక్రమ్ రెడ్డి సమక్షంలో భారతీయ జనత పార్టీలో చేరారు .శామీర్ పేట మండలం అధ్యక్షులు కొరివి క్రిష్ణ, సీనియర్ నాయకులు భావనాసి శ్రీనివాస్ , మైసయ్య, ఆల రాజి రెడ్డి , మాజీ వైస్ ఎంపీపీ హృదయ కుమార్ , మాజీ వార్డ్ సభ్యులు అశోక్ , శ్రీధర్ , పవన్ గౌడ్ , మాజీ జిల్లా బీజేవైయం ఉపాధ్యక్షులు బోయిని శివ , రాష్ట్ర బీజేవైయం ఎగ్జిక్యూటివ్ మెంబెర్ అర్జున్ , బోడు ఉప్పల్ కార్పొరేటర్ సామల పవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. వరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రానున్న రోజుల్లో రాజేందర్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్ సమక్షంలో పార్టీ కోసం అహర్నిశలు శ్రమించి పట్టుదలతో పనిచేస్తాం అని తెలిపారు.

## బియ్యం మాఫియా దాడిలో గాయపడ్డ సాక్షి టీవీ విలేఖరి జంగం శ్రీనివాస్

### - పరామర్శించిన అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్



**అందోల్,ప్రజాజ్వాల:**
విలేకరులపై దాడి చేసిన బియ్యం మాఫియాను కఠినంగా శిక్షించాలని అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అన్నారు. సంగారెడ్డి జిల్లా అందోలు గ్రామంలో బియ్యం మాఫియా దాడిలో గాయపడ్డ సాక్షి టీవీ విలేఖరి జంగం శ్రీనివాస్ ను స్థానిక బిఆర్ఎస్ నేతలతో కలిసి ఆయన పరామర్శించారు. జర్నలిస్టులపై హత్యాయత్నానికి పాల్పడ్డ వారిపై కఠిన శిక్షలు పడేలా చూడాలని క్రాంతి కిరణ్ పోలీసులను కోరారు. ఇలాంటి ఘటన జర్నలిజానికి గొడ్డలిపెట్టని ఈ దాడి హేయమైన చర్య అని అభివర్ణించారు. అందోలు మండలం సంగుపేట శివారులో బియ్యం మాఫియా రేషన్ బియ్యాన్ని అక్రమంగా బొలోరో వాహనంలో తరలిస్తున్నారు.ఈ విషయం తెలుసుకున్న స్థానిక సాక్షి టివి విలేఖరి జంగం శ్రీనివాస్ %జ%6 విలేఖరి అనిల్ చారి ఆ దృశ్యాలను చిత్రీకరిస్తున్నారు.ఇదే సమయంలో కౌన్సిలర్ భర్త ఎండి షకీల్ దానిష్ పటేల్ ఇలియాస్ పుట్నాల ఆశమ్ అనే వ్యక్తులు దాడికి తెగించారు.అక్కడే ఉన్న సాక్షి టివి విలేఖరినీ విచక్షణ రహితంగా కర్రలతో కొట్టారు.దీంతో శ్రీనివాస్ ఎడమ చెయ్యి విరిగిందని దాడి చేసిన వారిని వెంటనే పోలీస్ లు అరెస్ట్ చేయాలని మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ డిమాండ్ చేశారు.ఆయన వెంట బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జైపాల్ రెడ్డి జోగుపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగభూషణం మాజీ ఎంపీపీ రామ గౌడ్ విజయ్ బిఆర్ఎస్ అందోలు జోగిపేట మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు వెంకటేశం మాజీ కౌన్సిలర్ సంతోష్ ఆది అశోక్ రొయ్యల శేఖర్ రొయ్యల సంతోష్ తదితరులు శ్రీనివాస్ ను పరామర్శించారు.

## యాదాద్రిలో మొక్కు తీర్చుకున్న ఎమ్మెల్యే అభిమాని బండ మహేందర్


### -జగద్గిరిగుట్ట నుంచి యాదగిరి గుట్ట వరకు బండ మహేందర్ పాదయాత్ర




**జగద్గిరిగుట్ట, ప్రజాజ్వాల:**
తమ అభిమాన నాయకులు ఎమ్మెల్యే కేపి వివేకానంద్ గత అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించాలని కాంక్షిస్తూ వారి అభిమాని అయిన శిరిడిహిల్స్ అధ్యక్షులు బండ మహేందర్ జగద్గిరిగుట్ట నుంచి యాదగిరి గుట్టకు పాదయాత్ర చేస్తానని యాదాద్రిలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారిని మొక్కుకున్నారు. అందులో భాగంగా జగద్గిరిగుట్ట నుంచి యాదగిరిగుట్టకు నడుచుకుంటూ బయలుదేరిన ఆయన సోమవారం యాదాద్రికి చేరుకొని శ్రీ యాదాద్రి లక్ష్మీ నరసింహస్వామి వారిని దర్శించుకున్నారు. తాను కోరిన కోరిక నెరవేరినందుకు తన మొక్కును తీర్చుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామీ దేవాలయ చైర్మన్ ఎ వేణు గోపాల్ యాదవ్, సహచర మిత్రులు పాల్గొన్నారు.


## ఎండి లాయక్ తన నివాసంలో ఘనంగా రంజాన్ వేడుకలు

### -ముఖ్య అతిథిగా హాజరైన కొలను హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, ప్రజాజ్వాల:**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారంలో రంజాన్ పండుగ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు ఎండి లాయక్ తన నివాసంలో ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ.. ముస్లిం సోదరులకు రంజాన్ పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, బోయిని వెంకటేష్, శ్రీధర్ వర్మ, కోలన్ జీవన్ రెడ్డి, నరేష్ రెడ్డి, పద్మ రావు, రహీమ్, ఖలీమ్, గఫ్ఫార్, అజయ్, అజామ్, శ్రీనివాస్, కామేష్, మహేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ వేడుకల్లో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ





**కుత్బుల్లాపూర్, ప్రజాజ్వాల:**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మునిసిపాలిటీ పరిధి మల్లంపేట్ లో సోమవారం రంజాన్ పండగ సందర్భంగా దర్గాలోని వేడుకల్లో పాల్గొన్నారు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ. ఈ సందర్భంగా దర్గాలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ మానవాళి హితాన్నీ ఆకాంక్షించే పవిత్రమైన రంజాన్ పర్వదినాన్నీ అత్యంత భక్తి ప్రవత్తులతో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ ముస్లిం సోదరులందరికీ రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు మాదాస్ వెంకటేష్, శామీర్ పేట్ హనుమంత్ రావు, మునిసిపల్ వైస్ ప్రెసిడెంట్ శామీర్ పేట రంగయ్య, నాయకులు ఉస్మాన్, జాకీర్, మైనారిటీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## బాబోయ్ బంగారం.. రికార్డు స్థాయిలో దూసుకుపోతున్న గోల్డ్..ఈ రోజు తులం ఎంతుందంటే..?



గత కొన్ని సంవత్సరాలుగా బంగారం ధరలు స్థిరంగా ఉండటం లేదు. 2014 చివరి త్రైమాసికంలో బంగారం ధరలు తగ్గడంతో ఒక్కసారిగా భారీ డిమాండ్ ఏర్పడింది. నగరంలో 18 క్యారెట్ల బంగారం ధర 1 గ్రాము రూ. 6,895లుగా ఉంది. బంగారంతో పాటు వెండికి సైతం డిమాండ్ భారీగానే పెరిగింది. మరి ఏప్రిల్ 1వ తేదీన కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభం రోజున బంగారం ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం. బాబోయ్ బంగారం.. ఈ పేరు వింటేనే సామాన్యులు భయపడాల్సిన పరిస్థితి కనిపిస్తోంది. ప్రస్తుతం గోల్డ్ ఒక సురక్షితమైన పెట్టుబడి సాధనంగా మారిపోయింది. దీంతో పసిడి ధరలు చుక్కలనంటుతున్నాయి. రోజు రోజుకూ బంగారం ధరలు ఏమాత్రం తగ్గకుండా దూసుకెళ్తున్నాయి. గత కొన్ని సంవత్సరాలుగా బంగారం ధరలు స్థిరంగా ఉండటం లేదు. 2014 చివరి త్రైమాసికంలో బంగారం ధరలు తగ్గడంతో ఒక్కసారిగా భారీ డిమాండ్ ఏర్పడింది. ఈరోజు హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం ధర 1 గ్రాముకు రూ.9,192 ఉండగా, 22 క్యారెట్ల బంగారం ధర 1 గ్రాము రూ. 8,426లుగా ఉంది. అలాగే, 18 క్యారెట్ల బంగారం ధర 1 గ్రాము రూ. 6,895లుగా ఉంది. బంగారంతో పాటు వెండికి సైతం డిమాండ్ భారీగానే పెరిగింది. మరి ఏప్రిల్ 1వ తేదీన కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభం రోజున బంగారం ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం.దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకోండి.. బంగారం ధరలు..హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.84,260, 24 క్యారెట్ల ధర రూ.91,920 గా ఉంది.విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.84,260, 24 క్యారెట్ల ధర రూ.91,920గా ఉంది. ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.84,410, 24 క్యారెట్ల ధర రూ.92,070 గా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.84,260, 24 క్యారెట్ల ధర రూ.91.920 గా ఉంది. చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ.83,410, 24 క్యారెట్ల రేటు రూ.90,990 గా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.84,260, 24 క్యారెట్ల ధర రూ.91,920 గా ఉంది.వెండి ధరలు.. %-% హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ.1,12,900 విజయవాడ, విశాఖపట్నంలోనూ రూ.1,14,100,ఢిల్లీలో వెండి కిలో ధర రూ.1,03,900 లుగా ఉంది. ముంబైలో రూ.1,03,900 గా ఉంది.బెంగళూరులో రూ.1,03,900, చెన్నైలో రూ.1,12,900 లుగా ఉంది.కాగా, ఈ ధరలు ఉదయం 8 గంటలలోపుగా నమోదైనవిగా గమనించగలరు. ఒకవేళ మీకు బంగారం, వెండి ధరల లేటెస్ట్ అప్‌డేట్ గురించి తెలియాలంటే ఈ మొబైల్ నెంబర్‌కు 8955664433కు మిస్డ్ కాల్ ఇవ్వవచ్చు.

## పొద్దున్నే ఆలయం ఓపెన్ చేసి నిర్ఘాంతపోయిన అర్చకుడు.. గర్భగుడి గోడకు



**హైదరాబాద్ – ప్రజాజ్వాల ప్రతినిధి**
పురాతన, చారిత్రక ఆలయాలను లక్ష్యంగా చేసుకొని ఆగంతుకులు గుప్త నిధుల కోసం వేట కొనసాగిస్తూనే ఉన్నారు. ఏమాత్రం కష్టపడకుండా రాత్రికి రాత్రి ధనవంతులు అయిపోవాలని కొందరు కలలు కంటారు. అలాంటివారు ఈ తరహా చర్యలకు పాల్పడుతూ ఉంటారు. లంకె బిందెలు, గుప్త నిధుల కోసం తవ్వకాల ఘటనలు తెలుగు రాష్ట్రాల్లో తరచూ వెలుగుచూస్తూనే ఉంటాయి. తాజాగా.. రాత్రి రాత్రే ధనవంతులు కావాలని దురాశ.. ఒక్కరోజులో దశ తిరిగిపోవాలన్న దుర్బుద్ధి అసాంఘిక చర్యల వైపు పురిగొల్పుతాయి. ఈ క్రమంలోనే కొందరు గుప్త నిధుల కోసం పురాతన దేవాలయాలు టార్గెట్‌గా రెచ్చిపోతున్నారు. తాజాగా మహబూబాబాద్ జిల్లా కంభాలపల్లి గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి టెంపుల్‌లో గుప్త నిధుల కోసం గర్భగుడికి డ్రిల్లింగ్ మిషన్ ద్వారా రంధ్రాలు చేసిన ఘటన వెలుగుచూసింది. గుడి పూజారులు రోజు మాదిరిగానే శనివారం రాత్రి స్వామి వారికి పూజలు చేసిన అనంతరం తాళాలు వేసి ఇంటికి వెళ్లారు. ఆదివారం ఉదయం ఆలయానికి వచ్చి చూడగా, గర్భగుడికి డ్రిల్లింగ్ మిషన్?తో రంధ్రాలు చేసి ఉండటాన్ని ఓ అర్చకుడు గమనించారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వగా, వారు వచ్చి ఆలయ పరిసరాలను పరిశీలించారు. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ఈ చర్యకు పాల్పడి ఉంటారని.. ఆలయంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం ద్వారా ఇలాంటి ఘటనలు అడ్డుకోవచ్చన్నారు. కాకతీయుల కాలంలో ఈ ఆలయాన్ని నిర్మించారని.. చాలా మహిమగలదని గ్రామస్థులు చెబుతున్నారు. గతంలో కూడా దేవాలయంలో దొంగతనాలు జరిగిన దాఖలాలు ఉన్నాయట. ఉద్దేశపూర్వకంగా ఈ పని చేసినట్లు అనిపిస్తుందని.. దేవునితో ఆటలు ఆడితే అందుకు తగ్గ ఫలితాలు ఉంటాయని భక్తులు హెచ్చరిస్తున్నారు. గుప్త నిధుల కోసం తవ్వకాలు జరపాలని చూసిన ఆగంతకులను ఎట్టి పరిస్థితుల్లో వదిలిపెట్టవద్దని పోలీసులను కోరుతున్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకానికి వీలైనంత ఎక్కువ మంది దరఖాస్తు చేసుకోండి

**–ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క**

**మేడ్చల్,ప్రజాజ్వాల :**
రాజీవ్ యువ వికాస పథకానికి వీలైనంత ఎక్కువ మంది అర్హులు దరఖాస్తులు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం రాజీవ్ యువ వికాసం పథకంపై హైదరాబాదు నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. .రాష్ట్రంలోని దాదాపు 5 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఇతర వెనకబడిన తరగతుల నిరుద్యోగ యువత ఆర్థికంగా ఎదిగేందుకై ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం అమలు ద్వారా రాష్ట్రంలో నిరుద్యోగం తగ్గుతుందన్నారు. అర్హులైన వారు ఏప్రిల్ 5, 2025 లోపు దరఖాస్తు చేసుకునే విధంగా అధికారులు నిరుద్యోగ యువతకు అవగాహన కల్పించాలన్నారు. 50 వేల రూపాయల లోపు రుణం వంద శాతం మాఫీ, లక్ష రూపాయల లోపు రుణం 90 శాతం మాఫీ, లక్ష నుంచి రూ.2 లక్షల వరకు 80 శాతం రాయితీ. 2లక్షల రూపాయల నుంచి రూ.4 లక్షల వరకు 70 శాతం రాయితీ లభిస్తుంది. రాయితీ పోను మిగిలిన మొత్తాన్ని బ్యాంకు లోన్ల ద్వారా అందిస్తారు. ఈ పథకం కుటుంబంలో ఒక్కరికే వర్తిస్తుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక





ఆదాయం రూ. 1.50 లక్షల లోపు ఉండాలని తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 2 లక్షల లోపు ఉండాలన్నారు. అర్హులందరూ దరఖాస్తులు చేసుకున్న తర్వాత సంబంధిత పత్రాలన్నింటినీ మున్సిపల్ లేదా ఎంపీడీవో కార్యాలయాల్లో అందించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లోని కూకట్పల్లి ఎమ్మార్వో కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ గౌతం పాల్గొని మాట్లాడుతూ, రాజీవ్ యువ వికాసం పథకానికి వీలైనంత ఎక్కువమంది అర్హులు దరఖాస్తులు చేసుకునే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. జిహెచ్ఎంసి పరిధిలో వార్డుల వారీగా ప్రజా పాలన కేంద్రం ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు జిల్లాలో ఇప్పటివరకు సుమారుగా 15,500 పైగా ఆన్లైన్లో దరఖాస్తులు రిజిస్టర్ అయ్యాయని కలెక్టర్ తెలిపారు మూడు రోజులు వరుస సెలవులు వచ్చినందున గడువు ముగింపు తేదీ పెంచాలని కలెక్టర్ కోరారు ఇప్పటికే ఆయా శాఖల ద్వారా పలుమార్లు పత్రిక ప్రకటనలు ఇచ్చామన్నారు. గ్రామీణ స్థాయిలో రాజీవ్ యువికాసం పథకానికి ఎక్కువమంది దరఖాస్తులు చేసుకునే విధంగా యువతను ప్రోత్సహించే విధంగా అధికారులను ఆదేశించామన్నారు. జిల్లాలో రాజీవ్ యువ వికాసం పథకానికి ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులకు సంబంధించిన వివరాలను అధికారులకు తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నుండి జిల్లా కలెక్టర్ గౌతం కూకట్పల్లి ఎమ్మార్వో ఆఫీస్ నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు కూకట్పల్లి ఎమ్మార్వో స్వామి, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి వినోద్ కుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాబు మోజెస్, ఇతర అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

## ఈద్గాలో ప్రత్యేక ప్రార్ధనలు చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**పాలకుర్తి, ప్రజాజ్వాల:**
పవిత్రమైన రంజాన్ పండుగను పురస్కరించుకుని, పాలకుర్తి పట్టణంలోని ఈద్గా మైదానంలో ముస్లిం సోదరులు నిర్వహించిన ప్రత్యేక నమాజ్ ప్రార్థన కార్యక్రమంలో పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు చేసి, పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ..రంజాన్ అనేది నిస్వార్థతకు, ఉపవాసానికి, ఆధ్యాత్మిక నియమనిష్టలకు ప్రాతినిధ్యం వహించే పవిత్రమైన సమయం. ఈ నెల మనలో సహనాన్ని పెంపొందించి, దయా కరుణలు నింపుతుంది. అన్ని మతాల మధ్య సౌహార్దం, భౌతికాభివృద్ధి కన్నా మానవత్వం ప్రధానమని ఈ పండుగ గుర్తు చేస్తుంది. ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు. మీ కుటుంబాల్లో ఆనందం, శాంతి, ఆయురారోగ్యాలు నిండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికి,



మతభేదాలు లేకుండా అభివృద్ధి కార్యక్రమాలు చేరేలా నా కృషి కొనసాగుతుంది. అందరి ఆశీర్వాదాలతో ప్రజాసేవ నిరంతరం సాగుతుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు ముస్లిం పెద్దలను, మతగురువులను కలిసి పరస్పర శుభాకాంక్షలు మార్చుకున్నారు. అనంతరం ప్రజలతో ముచ్చటించి, వారి అభిప్రాయాలు స్వీకరించారు.

## ఎంత చల్లటి కబురు చెప్పారండీ.. ఏపీ, తెలంగాణకు వచ్చే 3 రోజులు వానలే వానలు

**హైదరాబాద్ – ప్రజాజ్వాల ప్రతినిధి**
మండిపోతున్న ఎండల నుంచి ఇక కాస్త ఉపశమనం. ఇవ్వాల్టి నుంచి మూడు రోజులు పాటు తెలంగాణలో వానలు దంచికొడుతాయి. ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అవుతోన్న ఏపీకి కూడా చల్లని కబురు అందింది. దక్షిణ ఛత్తీస్‌గఢ్ నుండి విదర్భ, మరత్వాడ సమీప ప్రాంతంలోని ఆవర్తనం మీదుగా మధ్య మహారాష్ట్ర వరకు కొనసాగుతోన్న ద్రోణి ప్రభావంతో.. మరత్వాడ దాని పరిసర ప్రాంతాలలో సముద్రమట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తులో ఆవర్తనం ఏర్పడింది. దక్షిణ ఛత్తీస్గఢ్ నుండి విదర్భ, మరత్వాడ సమీప ప్రాంతంలోని ఆవర్తనం మీదుగా మధ్య మహారాష్ట్ర వరకు 0.9 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి కొనసాగుతోంది. దీని ప్రభావంతో ఇవాళ(మంగళ్‌వారం) తెలంగాణలోని కొన్ని జిల్లాలలో అక్కడక్కడ గంటకు 40 నుండి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు, వడగండ్లతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఏప్రిల్ 1 నుండి వచ్చే నాలుగు రోజులు గరిష్ట ఉష్ణోగ్రతలు రెండు నుండి నాలుగు డిగ్రీలు తగ్గే అవకాశం ఉంది.మంగళవారం తెలంగాణలోని నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాలలో గంటకు 40 నుండి 50 కిలోమీటర్ల వేగంతో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉండగా.. అదిలాబాద్, కొమరం భీమ్, మంచిర్యాల, నిర్మల్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల జిల్లాలలో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఉరుములు, మెరుపులు, ఈదురుగాల ులతో వర్షాలు కురిసే ఛాన్స్ ఉంది. అలాగే ఇవాళ(ఏప్రిల్ 1) గరిష్టంగా నిజామాబాద్ లో 41.2



కనిష్టంగా హనుమకొండ లో 35.6 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వాతావరణ శాఖ తెలిపింది. నిన్న(సోమవారం) తెలంగాణలోని ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, భద్రాచలం, రామగుండం, హైదరాబాద్, ఖమ్మం, రామగుండం, మహబూబ్ నగర్, హైదరాబాద్, ఖమ్మం, నల్లగొండ లలో అత్యధిక ఉష్ణోగ్రత నమోదు అయ్యాయి.మరోవైపు మంగళవారం ఏపీలోని 26 మండలాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. శ్రీకాకుళం జిల్లా-6, విజయనగరం జిల్లా-6, పార్వతీపురంమన్యం జిల్లా-10, అల్లూరి సీతారామరాజు జిల్లా-3, తూర్పుగోదావరి కోరుకొండ మండలాల్లో వడగాలుల ప్రభావం చూపే అవకాశముందని తెలిపింది. రేపు(బుధవారం) 28 మండలాల్లో వడగాలులు వీచేందుకు ఛాన్స్ ఉంది.ఎల్లుండి(గురువారం) రాయలసీమ, శుక్రవారం ఉత్తరాంధ్ర జిల్లాల్లో కొన్నిచోట్ల పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురుస్తాయని చెప్పింది. నిన్న(సోమవారం) నంద్యాల(D) గోస్పాడులో 40.3°C, కర్నూలు(%ణ%) కమ్మరచేడులో 40.2°C, అనంతపురం(%ణ%) నాగసముద్రంలో 40°C, వైఎస్సార్(%ణ%) గోటూరులో 39.9°C, అనకాపల్లి(%ణ%) రావికమతంలో 39.7°C, మన్యం(%ణ%) జియ్యమ్మవలసలో 39.6ళీ°C చొప్పున అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

## వాహనదారులకు షాక్.. హైదరాబాద్ ఓఆర్ఆర్‌పై టోల్ ఛార్జీల పెంపు.. ఏప్రిల్ 1 నుంచి అమలు!




**హైదరాబాద్ – ప్రజాజ్వాల ప్రతినిధి**
హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్)పై టోల్ ఛార్జీ లను పెంచుతున్నట్లుగా ఐఆర్‌బీ ఇన్‌ఫ్రా లిమిటెడ్ సంస్థ ప్రకటించింది. ఈ మేరకు పెరిగిన ధరలు ఇవాళ అర్ధరాత్రి నుంచి అంటే ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి రానున్నాయని ఐఆర్‌బీ ఇన్‌ఫ్రా లిమిటెడ్ సంస్థ వెల్లడించింది.. వాహనదారులకు అలర్ట్.. మీరు ఔటర్ రింగ్ రోడ్ ఎక్కుతున్నారా? ఇక మీకు టోల్ బాదుడు మరింత పెరుగుతుంది. హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుపై టోల్ ఛార్జీలు పెంచుతూ, దాని నిర్వహణ సంస్థ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు పెరిగిన ధరలు ఇవాళ అర్ధరాత్రి నుంచి అంటే ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి రానున్నాయని ఐఆర్‌బీ ఇన్‌ఫ్రా లిమిటెడ్ సంస్థ వెల్లడించింది. హైదరాబాద్ మహానగరం చుట్టూ మెలికలు తిరుగుతూ సాగే.. రెండు భాగాలుగా విభజిస్తే.. ఒకటి పెద్ద అంబర్ పేట టు పటాన్‌చెరుగా చూడొచ్చు. ఇది దాదాపు 81.3 కిలోమీటర్ల పొడవు ఉంటుంది. దీని మీద ప్రయాణం.. గంటా పది నిమిషాలు పడుతుంది. ఇక ఔటర్ రింగ్ రోడ్‌లో మరో ముఖ్య భాగంగా పటాన్‌చెరు టూ శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌ని తీసుకోవచ్చు. ఎందుకంటే చాలామంది ఎయిర్‌పోర్టుకు వెళ్లే వాళ్లు ఉంటారు.ఔటర్ రింగ్ రోడ్‌లో మొత్తం 19 టోల్‌గేట్ల దాకా ఉన్నాయి. దీని మొత్తం పొడవు 158 కిలోమీటర్లు. ఇది 8 లేన్ ఎక్స్‌ప్రెస్ వే. హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ.. %ఎవీణూ% దీని నిర్వహణ చూస్తుంది. 2023లో %×=దీ% ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలపర్స్ లిమిటెడ్‌తో 30 సంవత్సరాల టోల్-ఆపరేట్-ట్రాన్స్‌ఫర్ ఒప్పందాన్ని రాష్ట్ర ప్రభుత్వం కుదుర్చుకుంది. ఇందుకు ఆ సంస్థ రూ. 7,380 కోట్లు ప్రభుత్వానికి చెల్లించింది.కిలోమీటర్‌కు 4 నుంచి 5 శాతం పెంచుతూ నిర్ణయం తీసుకుంది. కార్లు, జీపులు, వ్యాన్ల వంటి తేలికపాటి వాహనాలు గతంలో కి.మీ. రూ. 2.34 %-% కొత్త రేటు కి.మీ. రూ. 2.44. కిలోమీటర్‌కు 10 పైసలు పెంచింది. అలాగే తేలికపాటి వాణిజ్య వాహనాలు, మినీ బస్సులు గతంలో కి.మీ. రూ. 3.77 కొత్త రేటు కి.మీ. రూ. 3.93. కిలోమీటర్‌కు 16 పైసలు పెంచారు. అలాగే బస్సులు, ట్రక్కులకు గతంలో కి.మీ. రూ. 7.92 కొత్త రేటు కి.మీ. రూ. 8.26. కిలోమీటర్‌కు 34 పైసలు పెంపు. యాక్సిల్ ట్రక్కులకు గతంలో కి.మీ. రూ. 10.22 కొత్త రేటు రూ. 10.65 పెంచారు. కిలోమీటర్‌కు 43 పైసలు పెరుగుదల ఉంది.ఇక భారీ నిర్మాణ యంత్రాలు, మల్టీ యాక్సిల్ ట్రక్కులకు గతంలో కి.మీ. రూ. 14.70 ఉండగా, కొత్త రేటు కి.మీ. రూ. 15.32. కిలోమీటర్‌కు 62 పైసలు పెంపు. ఇక యాక్సిల్, లేదా అంతకంటే పెద్ద వాహనాలకు గతంలో కి.మీ. రూ. 17.88 ఉండగా, కొత్త రేటు కి.మీ. రూ. 18.65. కిలోమీటర్‌కు 77 పైసలు పెరుగుదల ఉంది.

# స్పోర్ట్స్

## ఎట్టకేలకో విజయం.. చెన్నైని చిత్తుగా ఓడించిన రాజస్థాన్

ఐపీఎల్-2025లో చెన్నై సూపర్ కింగ్స్ వరుసగా రెండో ఓటమిని చవిచూసింది. ఆదివారం జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ చేతిలో 6 పరుగుల తేడాతో చెన్నై ఓడిపోయింది. ఈ సీజన్‌లో రాజస్థాన్ తొలి విజయం సాధించగా, చెన్నైకి ఇది రెండో ఓటమి. ఐపీఎల్-2025లో చెన్నై సూపర్ కింగ్స్ వరుసగా రెండో ఓటమిని చవిచూసింది. ఆదివారం జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ చేతిలో 6 పరుగుల తేడాతో చెన్నై ఓడిపోయింది. ఈ సీజన్‌లో రాజస్థాన్ తొలి విజయం సాధించగా, చెన్నైకి ఇది రెండో ఓటమి. గౌహతిలో 183 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో చెన్నై 20 ఓవర్లలో 6 వికెట్లకు 176 పరుగులు మాత్రమే చేయగలిగింది. రవీంద్ర జడేజా 32 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. ఎంఎస్ ధోని 11 బంతుల్లో 16 పరుగులు చేసి ఔటయ్యాడు. కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ 63 పరుగుల ఇన్నింగ్స్ ఆడాడు. వనిందు హసరంగా 4 వికెట్లు పడగొట్టాడు.టాస్ ఓడి బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ 20 ఓవర్లలో 9 వికెట్లకు 182 పరుగులు చేసింది. నితీష్ రాణా 36 బంతుల్లో 81 పరుగులు చేశాడు. కెప్టెన్ రియాన్ పరాగ్ 37 పరుగులు చేశాడు. ఖలీల్ అహ్మద్, నూర్ అహ్మద్, మతీష్ పతిరానా తలా 2 వికెట్లు పడగొట్టారు.చెన్నై సూపర్ కింగ్స్: రుతురాజ్ గైక్వాడ్ (కెప్టెన్), రచిన్ రవీంద్ర, రాహుల్ త్రిపాఠి, విజయ్ శంకర్, శివం దుబే, రవీంద్ర జడేజా, ఎంఎస్ ధోని (వికెట్ కీపర్), రవిచంద్రన్ అశ్విన్, జామీ ఓవర్టన్, నూర్ అహ్మద్ మరియు మతిష్ పతిరానా. ప్రభావం: శివం దుబే, ముఖేష్ చౌదరి, డెవాన్ కాన్వే, షేక్ రషీద్, సామ్ కుర్రాన్. రాజస్థాన్ రాయల్స్: యశస్వి జైస్వాల్, సంజు సామ్సన్, నితీష్ రాణా, రియాన్ పరాగ్ (కెప్టెన్), ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), షిమ్రాన్ హెట్మైర్, వనిందు హసరంగా, జోఫ్రా ఆర్చర్, మహీష్ తీక్షణ, తుషార్ దేశ్‌పాండే, సందీప్ శర్మ. ప్రభావం: కునాల్ సింగ్ రాథోడ్, శుభం దుబే, ఫజల్హాక్ ఫరూఖీ, కుమార్ కార్తికేయ, యుధ్వీర్ సింగ్.

## వాంఖడేలో తొలి మ్యాచ్ ఆడనున్న ముంబై.. తొలి విజయం సొంతమయ్యేనా?

ఈ ఐపీఎల్ సీజన్‌లో 12వ మ్యాచ్ ముంబై ఇండియన్స్ వర్సెస్ కోల్‌కతా నైట్ రైడర్స్ మధ్య జరగనుంది. ఈ మ్యాచ్‌లో రెండు జట్లు సమానంగా కనిపిస్తున్నాయి. ఆసక్తికరమైన మ్యాచ్ జరిగే అవకాశం ఉంది. ఇటువంటి పరిస్థితిలో ఏ జట్టు విజయం సాధిస్తుందో చెప్పడం కష్టమే. కానీ, ముంబై ఇండియన్స్ ఈ సీజన్‌లో తొలిసారి సొంతగడ్డపై ఆడనుంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో అత్యంత విజయవంతమైన జట్టు ముంబై ఇండియన్స్, ఈ సీజన్‌లో తొలిసారిగా సొంత మైదానంలో ఆడబోతోంది. హార్దిక్ పాండ్యా నేతృత్వంలోని ముంబై ఇండియన్స్ జట్టు సోమవారం ముంబైలోని వాంఖడే స్టేడియంలో కోల్‌కతా నైట్ రైడర్స్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్ కోసం రెండు జట్లు పూర్తిగా సన్నద్ధమయ్యాయి. దీంతో వాంఖడే స్టేడియంలో ఉత్కంఠ పోరు జరగనున్నట్లు తెలుస్తోంది. ఐదుసార్లు ఛాంపియన్ అయిన ముంబై ఇండియన్స్‌కు ఈ సీజన్ ఇప్పటివరకు అంతగా కలసి రాలేదు. మొదటి రెండు మ్యాచ్‌ల్లోనూ ఓడిపోయింది. చెన్నై సూపర్ కింగ్స్ చేతిలో తొలి మ్యాచ్‌లో ఓడిపోయిన తర్వాత, రెండో మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ చేతిలో 36 పరుగుల తేడాతో ఓటమి పాలైంది. ఇటువంటి పరిస్థితిలో ఇప్పుడు వరుసగా రెండు పరాజయాల తర్వాత, ఈ సీజన్‌లో తొలి విజయాన్ని నమోదు చేయాలనే ఉద్దేశ్యంతో సొంత మైదానంలోకి రానుంది.డిఫెండింగ్ ఛాంపియన్ కోల్‌కతా నైట్ రైడర్స్ గురించి మాట్లాడితే, ఆ జట్టు సీజన్ ఓపెనర్ మ్యాచ్‌లో ఆర్‌సీబీ చేతిలో ఘోర పరాజయం పాలైంది. కానీ, అజింక్య రహానె కెప్టెన్సీలో కేకేఆర్ జట్టు మరుసటి మ్యాచ్‌లోనే పునరాగమనం చేసి రాజస్థాన్ రాయల్స్‌ను సులభంగా ఓడించింది. మరి ఇప్పుడు ముంబై ఇండియన్స్‌పై ఆ విజయ పరంపరను కొనసాగిస్తుందో లేదో చూడాలి.



## 6,6,6,6,6,6.. ఏం తాగి కొట్టావ్ అన్నా..! రూ. 30 లక్షలకే ముచ్చెమటలు పట్టించావ్‌గా

సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు మరో ఆణిముత్యాన్ని వెలుగులోకి తీసుకొచ్చింది. ఢిల్లీతో జరిగిన మ్యాచ్‌లో అనికేత్ వర్మ 41 బంతుల్లో 74 పరుగులు చేశాడు. 5 ఫోర్లు, 6 సిక్సర్లతో ఢిల్లీ బౌలర్లకు ముచ్చెమటలు పట్టించాడు. సన్‌రైజర్స్ జట్టు అనికేత్ వర్మను రూ. 30 లక్షలకు కొనుగోలు చేసింది. యువ ఆటగాళ్లను క్రికెట్ ప్రపంచానికి పరిచయం చేస్తోంది ఐపీఎల్. ముఖ్యంగా సన్‌రైజర్స్ హైదరాబాద్ యంగ్ ప్లేయర్స్‌కి ఊతం ఇస్తోంది. గతేడాది హైదరాబాద్ జట్టు ద్వారా నితీష్ కుమార్ రెడ్డి లైమ్ లైట్‌లోకి రాగా.. ఇప్పుడు అనికేత్ వర్మ ట్రంప్ కార్డుగా మారాడు. ట్రావిస్ హెడ్, ఇషాన్ కిషన్, అభిషేక్ శర్మ, హెన్రిచ్ క్లాసెన్ వంటి విధ్వంసకర బ్యాటర్లు నిండిన సన్‌రైజర్స్ హైదరాబాద్ తరపున ఐపీఎల్‌లో అరంగేట్రం చేసిన అనికేత్ వర్మ.. తాను ఆడిన మూడో మ్యాచ్‌లోనే అద్భుతమైన హాఫ్ సెంచరీతో ఐపీఎల్‌లో తనదైన ముద్ర వేశాడు.మార్చి 30న ఆదివారం విశాఖపట్నంలో ఢిల్లీతో జరిగిన మ్యాచ్‌లో హైదరాబాద్ ఘోర పరాజయాన్ని చవి చూసింది. ఈ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ టాప్ ఆర్డర్ తక్కువ స్కోర్‌కే పెవిలియన్ చేరారు. కేవలం 37 పరుగులకే 4 వికెట్లు కోల్పోయిన హైదరాబాద్ జట్టును.. 23 ఏళ్ల అనికేత్ వర్మ ముందుండి నడిపించాడు. ఫోర్లు, సిక్సర్లతో హోరెత్తించాడు.అనికేత్ అద్భుతమైన అర్ధ సెంచరీ..



లక్నోతో జరిగిన మ్యాచ్‌లో అనికేత్ వర్మ 36 పరుగుల ఇన్నింగ్స్ ఆడాడు. ఇప్పుడు ఢిల్లీపై అతడు కేవలం 34 బంతుల్లోనే అర్ధ సెంచరీ చేశాడు. ఇందులో 4 ఫోర్లు, 3 సిక్సర్లు ఉన్నాయి. ఇది ఐపీఎల్‌లో అనికేత్ తొలి అర్ధ సెంచరీ. తన అర్ధ సెంచరీ పూర్తి చేసిన తర్వాత.. అక్షర్ పటేల్ బౌలింగ్‌లో వరుస బంతుల్లో ఒక ఫోర్, రెండు సిక్సర్లు కొట్టాడు. అయితే 16వ ఓవర్లో మెక్‌గర్క్ అద్భుతమైన క్యాచ్ తీసుకొని అనికేత్‌ను పెవిలియన్ పంపాడు. అనికేత్ మొత్తంగా 41 బంతులు ఎదుర్కొని 5 ఫోర్లు, 6 సిక్సర్లతో 74 పరుగులు చేశాడు.

## వర్త్ వర్మ వర్తు.. మ్యాచ్ పోతే పోయింది కానీ అదిరిపోయే సిక్స్ కొట్టిన తల! చూస్తే వింటేజ్ వైబ్స్ పక్కా!



మ్యాచ్‌లో ధోని తన వింటేజ్ ఫినిషింగ్ మేజిక్‌ను మరోసారి చూపించాడు. చివర్లో మ్యాచ్ గెలవలేకపోయినా, ఒక అదిరిపోయే సిక్స్ కొట్టి అభిమానులను నోస్టాల్జియాలో ముంచేశాడు. స్టేడియం మొత్తం "ధోని.. ధోని.." అంటూ మార్మోగింది, గౌహతిలో కూడా అభిమానుల హవా కనిపించింది. చివరికి ఓడిపోయినా, ధోని బ్యాటింగ్ మేజిక్ ఐపీఎల్‌లో కొనసాగుతూనే ఉంటుంది. మహేంద్ర సింగ్ ధోని ఒక కల్ట్ ఐకాన్. అత్యుత్తమ ఫినిషర్‌గా గుర్తింపు పొందిన అతను, 2019లో అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికినా, ఇప్పటికీ ఐపీఎల్‌లో తన వింటేజ్ మేజిక్‌తో అభిమానులను ఆకట్టుకుంటూనే ఉన్నాడు. %జూఖ% కి 12 బంతుల్లో 39 పరుగులు అవసరమైనప్పుడు, ఎల్లో ఆర్మీ ధోని మరోసారి గేమ్ ఫినిష్ చేస్తాడని ఆశతో ఎదురుచూసింది. చివరికి, ధోని మ్యాచును గెలిపించలేకపోయినా, తన స్టైల్‌లో ఫినిష్ చేయాలని ప్రయత్నించాడు. 19వ ఓవర్‌లో, అతను ఒక ఫోర్, ఒక సిక్స్ కొట్టాడు. ఓవర్ మొదటి బంతికి ఫోర్ కొట్టిన ధోని, నాలుగో బంతికి తన సిగ్నేచర్ ఫ్లాట్ సిక్స్ బాదాడు.ఆ సిక్స్ మామూలు సిక్స్ కాదు.. మునుపటి ఐపీఎల్‌లలోని ధోని హిట్స్‌ను గుర్తు తెచ్చింది. ఇది స్లో లెంగ్త్ బంతి, అవుట్‌సైడ్ ఆఫ్, ధోని తన మాస్ స్టాండ్‌లోకి వెళ్లి అదిరిపోయే సిక్స్ కొట్టాడు. %జూఖ% శిబిరంలో ఒక్కసారిగా ఉత్సాహం పెరిగింది.ఈ మ్యాచ్ రాజస్థాన్ రాయల్స్ హోమ్ గ్రౌండ్ అయిన గౌహతిలో జరిగింది. అయితే, ధోని బరిలో ఉన్నప్పుడు, ఎక్కడైనా స్టేడియం పసుపు రంగులోకి మారిపోతుంది. అభిమానులు "ధోని%ౌ% ధోని%ౌ%" అంటూ నినాదాలు పెట్టారు, గౌహతిలో రాజస్థాన్ ఫ్యాన్స్ కన్నా %జూఖ% అభిమానులే ఎక్కువగా ఉన్నట్లు కనిపించింది.అదే ఓవర్లో రవీంద్ర జడేజా కూడా ఒక సిక్స్ కొట్టి, పాత జంట మరోసారి మ్యాజిక్ క్రియేట్ చేస్తారని అభిమానులు ఆశించారు. ధోని-జడేజా మరోసారి మ్యాచ్‌ను తిరగరాస్తారా? అన్న ఉత్కంఠ పెరిగింది.అయితే, రాజస్థాన్ రాయల్స్ బౌలర్ సందీప్ శర్మ తన అనుభవాన్ని ఉపయోగించి చివరి ఓవర్‌ను అద్భుతంగా వేశాడు. ధోని లాంగ్ ఆన్ బౌండరీ వద్ద క్యాచ్ ఔట్ అయ్యాడు. జామీ ఓవర్టన్ ఒక భారీ షాట్ ఆడినా, అది మ్యాచ్‌ను గెలిపించేందుకు సరిపోలేదు.చివరికి ఆరు పరుగుల తేడాతో ఓడిపోయింది, కానీ ధోని తన వింటేజ్ ఫినిషింగ్ షాట్లతో అభిమానులకు మరింత నోస్టాల్జియా మిగిల్చాడు.ధోని ఉన్నంత కాలం ఐపీఎల్ మ్యాజిక్ కొనసాగుతూనే ఉంటుంది. తన బ్యాటింగ్ చూసేందుకు, అతను మళ్లీ ఓ స్పెషల్ ఇన్నింగ్స్ ఆడతాడా? అని అభిమానులు ఎదురుచూస్తూనే ఉంటారు. %== జం జూఖ% మ్యాచ్ ఎంతగా ఉత్కంఠ భరితంగా సాగిందో అభిమానులు నేరుగా అనుభవించారు. ధోనికి ఓటమి ఎదురైనా, ఆఖరి వరకూ అందర్నీ కుర్చీల అంచున ఉంచాడు.

## కావ్య మారన్ బృందానికి బెదిరింపులు.. కట్‌చేస్తే.. ఉప్పల్ నుంచి తరలనున్న ఎస్ఆర్‌హెచ్ మ్యాచ్‌లు



హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్‌తో వివాదం కారణంగా సన్‌రైజర్స్ హైదరాబాద్ తన హోమ్ మ్యాచ్‌లను వేరే వేదికకు మార్చాలని పరిశీలిస్తోంది. ఉచిత టిక్కెట్ల కోసం ఒత్తిడి చేయడం వల్లే ఈ వివాదం తలెత్తిందని తెలుస్తోంది. దీంతో ఎస్ఆర్‌హెచ్ బృందం పై బెదిరింపులు, బ్లాక్‌మెయిల్ ఆరోపణలు చేయడంతో అసలు విషయం బయటకు వచ్చింది. హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో పరుగుల వర్షం కురిపిస్తూ అభిమానులను ఆకట్టుకుంటోన్న కావ్య మారన్ టీం సన్‌రైజర్స్ హైదరాబాద్.. ఇప్పుడు తన సొంత మ్యాచ్‌లను వేరే వేదికకు మార్చాలని ఆలోచిస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం హైదరాబాద్ జట్టు తన అన్ని హోమ్ మ్యాచ్‌లను ఉప్పటల్ స్టేడియంలోనే ఆడుతుంది. కానీ, హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ తో కొనసాగుతున్న వివాదం కారణంగా హైదరాబాద్ ఫ్రాంచైజీ తన హోమ్ గ్రౌండ్‌ను మార్చుకోవాలని చూస్తున్నట్లు తెలుస్తోంది.తాజాగా బయటకు వచ్చిన సమాచారం మేరకు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ బెదిరింపులకు పాల్పడుతోందని ఎస్ఆర్‌హెచ్ ఫ్రాంచైజీ ఆరోపణలు చేసింది. మీడియా నివేదికల ప్రకారం, హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఉన్నతాధికారులు ఉచిత టిక్కెట్ల కోసం హైదరాబాద్ ఫ్రాంచైజీని బ్లాక్ మెయిల్ చేస్తున్నారంట. ఈ బెదిరింపులతో ఎస్ఆర్‌హెచ్ ఫ్రాంచైజీ అసంతృప్తికి గురైందని, దీంతో తన మిగిలిన హోమ్ మ్యాచ్‌లను వేరే వేదికకు మార్చాలని పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది.టైమ్స్ ఆఫ్ ఇండియా నివేదిక ప్రకారం, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు జనరల్ మేనేజర్ శ్రీనాథ్ టీబీ తన అసంతృప్తిని వ్యక్తం చేస్తూ హెచ్‌సీఏ కోశాధికారి సీజే శ్రీనివాస్ రావుకు ఒక ఇమెయిల్ రాశారంట. " హెచ్సీఏ అధ్యక్షుడు చేసిన బెదిరింపులతో సన్‌రైజర్స్ ఇకపై ఉప్పల్ స్టేడియంలో ఆడటం ఇష్టం లేదని స్పష్టంగా చూపిస్తున్నాయి" అంటూ మెయిల్ చేశారంట. 'మేం గత 12 సంవత్సరాలుగా కలిసి పనిచేస్తున్నాం. కానీ గత సీజన్ నుంచి మేం నిరంతరం సమస్యలు, వేధింపులను ఎదుర్కొంటున్నాం. చాలా సంవత్సరాలుగా హెచ్‌సీఏకి 3,900 ఉచిత టిక్కెట్లతోపాటు 50 బాక్స్ టిక్కెట్లు అందిస్తున్నాం. కానీ, ఇప్పుడు ఈ బాక్స్ సామర్థ్యం 30 మాత్రమే. అయితే, బాక్స్‌లో అదనంగా 20 ఉచిత టిక్కెట్ల కోసం డిమాండ్ చేస్తున్నారు. చర్చల ద్వారా దీనిని పరిష్కరించుకోవాలని మేం కోరుకుంటున్నాం" అంటూ శ్రీనాథ్ ఈమెయిల్‌లో ఆరోపించినట్లు తెలుస్తోంది.నిజానికి, మార్చి 27న హైదరాబాద్ వర్సెస్ లక్నో మధ్య జరిగిన మ్యాచ్ సందర్భంగా, బాక్స్‌లో అదనంగా 20 టిక్కెట్లు అడిగారు. కానీ, ఫ్రాంచైజీ అదనపు టిక్కెట్లు అందించడానికి నిరాకరించడంతో వివాదం తలెత్తింది.

## ఇక మారవా పరాగ్.. ఫ్యాన్స్ ముందు ఇదేం యాటిట్యూట్.. ఏకిపారేస్తోన్న నెటిజన్లు



రియాన్ పరాగ్ తన వైఖరితోపాటు దురుసుతనం కారణంగా సోషల్ మీడియాలో విమర్శలకు గురికావడం ఇదే మొదటిసారి కాదు. దీనికి ముందు కూడా అనేక చర్యలు సోషల్ మీడియాలో ప్రకంపనలు సృష్టించాయి. చాలా సందర్భాలలో రియాన్ పరాగ్ తన వైఖరితో ట్రోల్ అయ్యాడు. కానీ, ఈ మధ్య అతను తన ప్రవర్తనను కూడా మెరుగుపరుచుకున్నట్లు అంతా భావించారు. కానీ, ఈ సీజన్లో రియాన్ వైఖరి మళ్లీ మొదటికే వచ్చిందని ఈ వీడియో తెలియజేస్తుంది. ఐపీఎల 2025లో భాగంగా నిన్న ఆదివారం జరిగిన 11వ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ చెన్నై సూపర్ కింగ్స్‌ను 6 పరుగుల తేడాతో ఓడించిన సంగతి తెలిసిందే. కాగా, ఈ సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ తొలి విజయాన్ని నమోదు చేసింది. రియాన్ పరాగ్ కెప్టెన్సీలో రాజస్థాన్ రాయల్స్ కూడా తొలి విజయాన్ని సాధించింది. కానీ, ఈ విజయం మధ్యలో, రాజస్థాన్ రాయల్స్ జట్టు కెప్టెన్ రియాన్ పరాగ్ ఓ చెత్త పనితో సోషల్ మీడియా వ్యాప్తంగా సంచలనంగా మారాడు. రియాన్ పరాగ్ వైఖరిపై ఫ్యాన్స్ ఫైర్ అవుతున్నారు. తీవ్రంగా విమర్శిస్తున్నారు. అయితే, కొందరేమో అతడికి సపోర్ట్‌గా నిలిచారు. అసలు రియాన్ పరాగ్ మ్యాచ్ తర్వాత ఏం చేశాడో ఇప్పుడు తెలుసుకుందాం..అభిమానులకు తన యాటిట్యూడ్ చూపించిన రియాన్ పరాగ్..నిజానికి, రాజస్థాన్ రాయల్స్ వర్సెస్ చెన్నై సూపర్ కింగ్స్ మధ్య జరిగిన మ్యాచ్ తర్వాత ఒక వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. ఈ వైరల్ వీడియోలో రియాన్ పరాగ్ మైదానంలో కొంతమంది అభిమానులతో ఫొటో తీసుకుంటున్నట్లు కనిపించింది. రియాన్ పరాగ్ ఆ అభిమానుల పట్ల యాటిట్యూట్ చూపించాడు. సెల్ఫీ తీసుకున్న తర్వాత మొబైల్‌ను అభిమానుల వైపు విసిరి ముందుకు సాగాడు. ఫ్యాన్స్ ముందు తన యాటిట్యూట్ చూపించడంతో నెటిజన్లకు ఇది నచ్చలేదు. దీంతో విమర్శలు గుప్పిస్తున్నారు.రియాన్ పరాగ్ తన వైఖరితోపాటు దురుసుతనం కారణంగా సోషల్ మీడియాలో విమర్శలకు గురికావడం ఇదే మొదటిసారి కాదు. దీనికి ముందు కూడా అనేక చర్యలు సోషల్ మీడియాలో ప్రకంపనలు సృష్టించాయి. చాలా సందర్భాలలో రియాన్ పరాగ్ తన వైఖరితో ట్రోల్ అయ్యాడు. కానీ, ఈ మధ్య అతను తన ప్రవర్తనను కూడా మెరుగుపరుచుకున్నట్లు అంతా భావించారు. కానీ, ఈ సీజన్లో రియాన్ వైఖరి మళ్లీ మొదటికే వచ్చిందని ఈ వీడియో తెలియజేస్తుంది.భారత్ తరపున రియాన్ పరాగ్ అరంగేట్రం..ఐపీఎల్ 2024 రియాన్ పరాగ్‌కు ఊహించనిదే జరిగింది. మొదటగా టీం ఇండియాలోకి అడుగుపెట్టాడు. రియాన్ పరాగ్ మొదట టీ20 ఫార్మాట్‌లో భారత జట్టు తరపున అరంగేట్రం చేశాడు. ఆ తర్వాత అతను వన్డే జట్టులోకి ప్రవేశించాడు. ఇప్పటివరకు ఈ ఆటగాడు టీం ఇండియా తరపున 9 టీ20 మ్యాచ్‌లు, 1 వన్డే మ్యాచ్ ఆడాడు. ఈ ఆటగాడి అంతర్జాతీయ కెరీర్ ఎంతకాలం కొనసాగుతుందో చూడటం ముఖ్యం. కాగా, ఈ ఆటగాడు చాలా సంవత్సరాలుగా రాజస్థాన్ జట్టు తరపున ఐపెల్ ఆడుతున్నాడు. ప్రతీ సంవత్సరం ఈ జట్టు ఈ ఆటగాడిని రిటైన్ చేసుకుంటుంది. ప్రస్తుతం, రియాన్ పరాగ్ ఈ సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ జట్టుకు 3 మ్యాచ్‌లకు కెప్టెన్‌గా కూడా ఉన్నాడు. ఇప్పటి వరకు 3 మ్యాచ్‌ల్లో కేవలం ఒకే మ్యాచ్‌లో విజయ అందుకున్నాడు.

# అంబానీ ఇంటి విద్యుత్ బిల్లు ఎంత వస్తుందో తెలిస్తే మతిపోతుంది!



: ముఖేష్ అంబానీ.. ప్రపంచంలోనే అత్యంత సంపన్నుల్లో ఒకరు. అంబానీ ఇంటిపేరు యాంటిలియా. ఇది ముంబైలో ఉంది. 27 అంతస్తుల ఈ భవనంలో ముఖేష్ అంబానీ కుటుంబం మాత్రమే నివరిస్తోంది. అయితే ఈ ఇంటి నిర్మాణానికి అయిన ఖర్చు అక్షరాల 15వేల కోట్ల రూపాయలు.. మీ ఇంటికి గరిష్ట నెలవారీ విద్యుత్ బిల్లు ఎంత? 5 వేల? 10 వేల కానీ దేశంలోని అత్యంత ధనవంతుడు తన విద్యుత్ బిల్లుకు ఎంత చెల్లిస్తాడో మీకు తెలుసా? ఆ డబ్బు మొత్తం సగటు భారతీయుడు జీవితకాలంలో సంపాదించే డబ్బుకు సమానం. ముఖేష్, నీతా అంబానీల 27 అంతస్తుల యాంటిలియా నివాసం ఉంది. ఈ నిర్మాణం 2005లో ప్రారంభమై 2010లో పూర్తయింది. ఇది ముంబైలో ఉంది. 27 అంతస్తుల ఈ భవనంలో ముఖేష్ అంబానీ కుటుంబం మాత్రమే నివరిస్తోంది. అయితే ఈ ఇంటి నిర్మాణానికి అయిన ఖర్చు అక్షరాల 15వేల కోట్ల రూపాయలు. యాంటిలియాను అమెరికన్ సంస్థ పెర్కిన్స్ అండ్ విల్ ఇంకా లాస్ ఏంజిల్స్‌కు చెందిన నిర్మాణ సంస్థ హిర్ష్ బెట్నర్ అసోసియేట్స్ చేపట్టింది. ఖర్చు పరంగా ఇది బకింగ్‌హామ్ ప్యాలెస్ తర్వాత ప్రపంచంలో రెండవ అత్యంత ఖరీదైన నివాసం. అంబానీల ఇంటికి యాంటిలియా అని పేరు పెట్టారు. ఇది అట్లాంటిక్ మహాసముద్రంలోని ఒక పురాణ దెయ్యం ద్వీపం నుండి ప్రేరణ పొందింది. ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన ప్రైవేట్ నివాసం యాంటిలియా అని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ పేర్కొంది. ఈ 27 అంతస్తుల భవనం అనేక రాజ భవనాలను అధిగమిస్తుంది. ముఖేష్, నీతా అంబానీ ఫిబ్రవరి 2010లో ఆంటిలియాలో నివసించడం ప్రారంభించారు. ఈ విలాసవంతమైన 400,000 చదరపు అడుగుల ఇంటి విద్యుత్ బిల్లు సాధారణ ఇల్లు లాంటిది కాదు. మీడియా నివేదికల ప్రకారం, మొదటి నెలలోనే యాంటిలియాలో 637,240 యూనిట్ల విద్యుత్ వినియోగించారట. ఈ విద్యుత్ బిల్లు ఎంతో తెలుసా? అక్షరాల దాదాపు 70 లక్షల 70 వేలు అని ఎకనామిక్ టైమ్స్ నివేదిక పేర్కొంది. ఈ బిల్లు దాదాపు 7,000 ఇళ్ల నెలవారీ విద్యుత్ బిల్లుకు సమానం అని నిపుణులు అంటున్నారు. ఈ నివాసాన్ని అద్భుతంగా నిర్మాణం చేశారు అప్పటి ఇంజనీర్లు. ఇందులో ఎన్నో సౌకర్యాలు ఉన్నాయి. హెలిప్యాడ్‌లు, 168 కార్ల లగ్జరీ కార్ల పార్కింగ్, బహుళ అంతస్తుల పార్కింగ్ స్థలం, విలాసవంతమైన స్పా, ఉష్ణోగ్రత నియంత్రిత స్విమ్మింగ్ పూల్, గ్రాండ్ టెంపుల్ స్థలం, హై స్పీడ్ లిఫ్టులు, థియేటర్, జిమ్, ఎయిర్ కండిషన్డ్ గదులు మొదలైనవి ఉన్నాయి. ఈ హై-స్కేల్ ఇంటి పనితీరుకు సరిపోయేలా అనేక సౌకర్యాలు 24/7 నడుస్తాయి.

## త్వరలో ఈ-రిక్షా మార్కెట్లోకి బజాజ్

బజాజ్ ఆటో మార్చి చివరి నాటికి ఈ-రిక్షా విభాగంలోకి ప్రవేశిస్తోంది. నెలకి 45,000 యూనిట్ల పరిమాణం గల ఈ మార్కెట్ ప్రస్తుతం అత్యంత అవ్యవస్థీకృతంగా... బజాజ్ ఆటో మార్చి చివరి నాటికి ఈ-రిక్షా విభాగంలోకి ప్రవేశిస్తోంది. నెలకి 45,000 యూనిట్ల పరిమాణం గల ఈ మార్కెట్ ప్రస్తుతం అత్యంత అవ్యవస్థీకృతంగా ఉందని, మార్చి త్రైమాసికం ముగిసేలోగా నియంత్రణాపరమైన అనుమతులు తీసుకోవాలని చూస్తున్నట్లు కంపెనీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాకేష్ శర్మ తెలిపారు. అను మతులు రాగానే "ఈ-రిక్" మోడల్ విడుదల చేయాలని భావిస్తున్నామన్నారు. ఏప్రిల్ తొలివారం నుంచి అమ్మకాలు ప్రారంభించాలన్నది తమ ఆలోచన అని తెలిపారు.




# బిజినెస్

## ట్రంప్ ఎఫెక్ట్.. రూపాయి మరింత పతనం.. నష్టాల్లో స్టాక్ మార్కెట్లు..



అంతర్జాతీయ మార్కెట్లలో ప్రతికూలతలు, స్టీల్, అల్యూమినియంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 25 శాతం టారిఫ్ విధించడంతో దేశీయ సూచీలు సోమవారం నష్టాలతో మొదలయ్యాయి.

డాలరుతో పోల్చుకుంటే రూపాయి జీవన కాల కనిష్టానికి పడిపోవడం, అంతర్జాతీయ మార్కెట్లలో ప్రతికూలతలు, స్టీల్, అల్యూమినియంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 25 శాతం టారిఫ్ విధించడంతో దేశీయ సూచీలు సోమవారం నష్టాలతో మొదలయ్యాయి. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 45 పైసలు క్షీణించి 87.88కి పడిపోయింది. ఈ నేపథ్యంలో మదుపర్లు అప్రమత్తత పాటిస్తున్నారు. దీంతో సెన్సెక్స్, నిఫ్టీ నష్టాల్లో ట్రేడ్ అవుతున్నాయి. (%దీబంఅఅవం చీవఉం) గత శుక్రవారం ముగింపు (77, 860)తో పోల్చుకుంటే సోమవారం ఉదయం దాదాపు ఫ్లాట్‌గా మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత క్రమంగా నష్టాల్లోకి జారుకుంది. ఒక దశలో 450 పాయింట్లకు పైగా కోల్పోయి 77, 396కు పడిపోయింది. ప్రస్తుతం ఉదయం 10:00 గంటల సమయంలో 415 పాయింట్ల నష్టంతో 77, 444 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదులుతోంది. ప్రస్తుతం 134 పాయింట్ల నష్టంతో 23, 425 వద్ద కొనసాగుతోంది. మిగిలిన ఆసియా మార్కెట్లు కూడా నేడు మిశ్రమంగానే కదలాడుతున్నాయి. సెన్సెక్స్‌లో బ్రిటానియా, కమిన్స్, ఎన్‌సీసీ, పేజ్ ఇండస్ట్రీస్ షేర్లు లాభాల్లో ఉన్నాయి. ఆల్కెమ్ ల్యాబ్, వేదాంత, సెయిల్, ఆయిల్ ఇండియా షేర్లు నష్టాల్లో ఉన్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 676 పాయింట్ల నష్టంతో కొనసాగుతోంది. బ్యాంక్ నిఫ్టీ 266 పాయింట్ల నష్టంతో ఉంది.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## రాత్రి భోజనం తర్వాత సోంపు తినడం మంచిదేనా..

### ఇది తెలుసుకోండి..



భోజనం తర్వాత సోంపు గింజలను తీసుకునే అలవాటు ఆరోగ్యానికి చాలా మంచిదని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. కానీ, రాత్రి భోజనం తర్వాత సోంపు నమలడం మంచిదా? చెడ్డదా? రాత్రి భోజనం తర్వాత సోంపు తింటే ఏమవుతుంది? అనే విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం..సోంపు ఒక రుచికరమైన మసాలా. ఇది విటమిన్ సి, పొటాషియం, డైటరీ ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ బాక్టీరియల్ లక్షణాలతో నిండి ఉంది. భోజనం తర్వాత సోంపు గింజలు తినే అలవాటు ఉండటం ఆరోగ్యానికి చాలా మంచిదని ఆరోగ్య నిపుణులు అంటున్నారు.

కడుపు సమస్యల నుండి ఉపశమనంఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, రాత్రి భోజనం తర్వాత సోంపు నమలడం వల్ల ఉబ్బరం, గ్యాస్, అజీర్ణం వంటి కడుపు సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. సోంపులో కేలరీలు తక్కువగా ఉన్నాయని, ఫైబర్ చాలా ఎక్కువగా ఉంటుందని అనేక అధ్యయనాలు చూపిస్తున్నాయి. ఇది బరువు తగ్గడంలో కూడా సహాయపడుతుంది.

సోంపులో కేలరీలు చాలా తక్కువ. ఫైబర్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. దీన్ని తినడం వల్ల మీ కడుపు ఎక్కువసేపు నిండుగా ఉంటుంది. ఇది బరువు తగ్గడంలో కూడా సహాయపడుతుంది. ప్రతిరోజూ తిన్న తర్వాత సోంపును నమలాలి.

నొప్పి, ఇతర ఋతు సంబంధిత సమస్యల నుండి ఉపశమనం పొందడానికి భోజనం తర్వాత సోంపును తీసుకోవచ్చు. రాత్రిపూట సోంపు తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. భోజనం తర్వాత కూడా సోంపు నమలాలని నిపుణులు సిఫార్సు చేస్తున్నారు.



## నెయ్యి తినేటప్పుడు ఈ తప్పు అస్సలు చేయకండి.. కొలెస్ట్రాల్ 10 రెట్లు పెరుగుతుంది..

నెయ్యిని తప్పుడు మార్గంలో తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ వేగంగా పెరుగుతుంది. కొలెస్ట్రాల్ పెరగడం వల్ల గుండెపోటు, స్ట్రోక్ వచ్చే ప్రమాదం పెరుగుతుంది. కాబట్టి, ఎట్టి పరిస్థితిలోనూ నెయ్యి తినేటప్పుడు ఈ తప్పు చేయడం మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు.

దేశీ నెయ్యి ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. దేశీ నెయ్యిలో ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రోటీన్, విటమిన్ బి12 వంటి పోషకాలు లభిస్తాయని నిపుణులు అంటున్నారు. నెయ్యి శరీరాన్ని పొడిబారకుండా కాపాడుతుంది. భారతీయులు శరీర బలాన్ని పెంచడానికి నెయ్యిని తీసుకుంటారు. కానీ, నెయ్యిని తప్పుడు మార్గంలో తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ వేగంగా పెరుగుతుంది. కొలెస్ట్రాల్ పెరగడం వల్ల గుండెపోటు, స్ట్రోక్ వచ్చే ప్రమాదం పెరుగుతుంది.

చల్లని రోటీతో నెయ్యి తినడం..చాలా మంది రోటీని నెయ్యితో కలిపి తింటారు. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. తాజా, వేడి రోటీని ఎల్లప్పుడూ నెయ్యితో తినాలి. చాలా మంది మధ్యాహ్నం లేదా రాత్రి భోజనంలో నెయ్యి పూసిన చల్లని రోటీని తింటారు. చల్లని నెయ్యి రోటీ తినడం వల్ల శరీరంలో కొవ్వు పెరుగుతుంది.

చల్లని నెయ్యితో కూరగాయలు తినడం..వేడి కూరగాయలను నెయ్యితో తినడం ప్రయోజనకరం, కానీ చల్లని నెయ్యితో కూరగాయలు తినడం వల్ల నెయ్యి గొంతు, ప్రేగులలో పేరుకుపోయి మలబద్ధకం, కఫం వంటి సమస్యలు వస్తాయి.

నెయ్యితో చేసిన పూరీ తినడం..పూరీలను ఎప్పుడూ నెయ్యితో వేయించకూడదు, లేదా బాగా వేయించిన ఆహారాన్ని నెయ్యిలో ఎప్పుడూ వండకూడదు. నెయ్యితో చేసిన పూరీని తినడం వల్ల శరీరంలో కొలెస్ట్రాల్ వేగంగా పెరుగుతుంది, ఇది గుండె సంబంధిత వ్యాధులకు దారితీస్తుంది.నెయ్యి తిన్న వెంటనే నీరు తాగడం.. మీరు నెయ్యి ఉన్న ఆహారాన్ని తింటే, దానిని తిన్న వెంటనే చల్లటి నీరు తాగకూడదు. నెయ్యి తిన్న తర్వాత చల్లటి నీరు తాగడం ఆరోగ్యానికి హానికరం. శరీరంలో కొలెస్ట్రాల్ వేగంగా పెరుగుతుంది.నెయ్యి తినడం వల్ల కలిగే ప్రయోజనాలు:నెయ్యిని సరిగ్గా తీసుకుంటే, అది శరీరానికి శక్తిని అందిస్తుంది. ఎముకలు దృఢంగా మారుతాయి. నెయ్యి తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి కూడా బలపడుతుంది. అంతేకాకుండా, చర్మాన్ని కాంతివంతం చేస్తుంది.

## ఖాళీ కడుపుతో మజ్జిగ తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు మీకు తెలుసా..



వేసవి వేడి నుండి ఉపశమనం పొందడానికి ప్రజలు ఐస్ క్రీం, శీతల పానీయాలు తీసుకుంటారు. కానీ కొన్ని శారీరక రుగ్మతలతో బాధపడేవారు వీటికి దూరంగా ఉండటం మంచిది. వాటికి బదులుగా ఖాళీ కడుపుతో మజ్జిగ తాగితే బోలేడు ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు.ప్రస్తుతం మండే వేడి నుంచి తప్పించుకోవడానికి ప్రజలు వివిధ రకాల శీతల పానీయాల వైపు మొగ్గు చూపుతున్నారు. కానీ, వాటన్నింటిలో మజ్జిగ అత్యంత ప్రయోజనకరమైనది. మజ్జిగ తాగడం వల్ల శరీరం చల్లబడుతుంది. ఇది కడుపు ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. రోజు ఉదయం ఖాళీ కడుపుతో మజ్జిగ తాగితే బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. అవెంటో ఇప్పుడు తెలుసుకుందాం.. వేసవి వేడి నుండి ఉపశమనం పొందడానికి ప్రజలు ఐస్ క్రీం, శీతల పానీయాలు తీసుకుంటారు. కానీ, కొన్ని శారీరక రుగ్మతలతో బాధపడేవారు వీటికి దూరంగా ఉండటం మంచిది. కడుపు సమస్యలు ఉన్నవారు అల్పాహారంగా మజ్జిగ తాగవచ్చు. ఉదయం ఖాళీ కడుపుతో మజ్జిగ తాగడం వల్ల మలబద్ధకం, అజీర్ణం, గ్యాస్ వంటి కడుపు సమస్యలు తొలగిపోతాయి.మజ్జిగలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి, మజ్జిగ తాగడం వల్ల ఎముకలు బలపడతాయి. ఇందులో కాల్షియం, విటమిన్ బి12, జింక్, రిబోఫ్లేవిన్, ప్రోటీన్లు పుష్కలంగా ఉన్నాయి. ఆయుర్వేదం ప్రకారం, మజ్జిగను పగటిపూట ఎల్లప్పుడూ తీసుకోవాలి. దీనితో పాటు కడుపు సంబంధిత వ్యాధులు ఉన్నవారు కూడా దీనిని తీసుకోవచ్చు. ఉదయం ఖాళీ కడుపుతో మజ్జిగ తాగడం వల్ల రోజంతా ఉత్సాహంగా ఉండవచ్చు. మజ్జిగ తాగడం వల్ల శరీరంలో నీటి కొరత కూడా తొలగిపోతుంది.

# బాలయ్య కోసం మళ్లీ ఆబ్యూటీని దించుతున్నారా?

నటసింహ బాలకృష్ణ కథానాయకుడిగా బోయపాటి దర్శకత్వంలో భారీ అంచనాల మధ్య అఖండ-2 శివతాండవం తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఇందులో బాలయ్యకు జోడీగా సంయుక్తా మీనన్ నటిస్తోం ది. బాలయ్య తోపాటు ఆమెకూడా షూటింగ్ లో పాల్గొంటుంది. షూట్ మొదలైన నాటి నుంచి చాలా సన్ని వేశాల్లో సంయుక్తా కూడా భాగమైంది. తాజాగా ఇదే సినిమా కోసం బాలీవుడ్ నటి విద్యాబాలన్ కి కూడా రంగంలోకి దించుతున్నారు. ఓ కీలక పాత్ర కోసం విద్యాబాలన్ ని అప్రోచ్ అయినట్లు తెలిసింది. ఆమె కూడా ఒకే చెప్పటినట్లు సమాచారం. దీంతో సినిమా స్పాన్ ఇంకా పెరుగుతుంది. విద్యాబాలన్ అంటే బాలీవుడ్ లో ప్రత్యేకమైన క్రేజ్. సోలోగానూ బాక్సాఫీస్ వద్ద సత్తా చాటిన నటి. అలాంటి నటి భాగమైతే హిందీ మార్కెట్ లో మరింత కలిసొస్తుంది. విద్యాబాలన్ తో నటించడం బాలయ్యకిది రెండవసారి అవుతుంది.ఇప్పటికే ఎన్టీఆర్ బయోపిక్ లో విద్యాబాలన్ రాజకీయ నాయకురాలి పాత్రలో అలరించిన సంగతి తెలిసిందే. ఆ పాత్రతో తెలుగులో మంచి గుర్తింపు వచ్చింది. కానీ ఆ తర్వాత తెలుగు సినిమాల్లో కొన సాగలేదు. మళ్లీ చాలా కాలం తర్వాత విద్యాబాలన్ బాలయ్య సినిమాతోనే కంబ్యాక్ అవ్వడం విశేషం. విద్యాబాలన్ టాలీవుడ్ సీనియర్ హీరోలకు బాగా సెట్ అవుతుంది. చిరంజీవి, వెంకటేష్, నాగార్జున, బాలయ్య వయసులకు సరిపోతుంది. వీళ్లంతా కూడా 60లు దాటిన హీరోలే. విద్యాబాలన్ 45. అలా చూసుకుంటే ఇద్దరి మధ్య 15 ఏళ్ల వ్యత్యాసం ఉంటుంది. కానీ టాలీవుడ్ మేకర్స్ సహా హీరోలు 40 లోపు ఉన్న భామల్నే తీసుకుంటున్నారు. ప్రస్తుతం అనీల్ రావిపూడి దర్శకత్వంలో చిరంజీవి 157వ సినిమా చేస్తున్నారు. ఇందులో ఒక నాయికగా అతిదీ రావు హైదరీని తీసుకుంటున్నారు. మరో హీరోయిన్ కి ఛాన్స్ ఉంది. ఇంకా ఆ స్థానంలో ఎవరూ ఫైనల్ కాలేదు. అఖండ2లో గనుక ఎంపికైతే చిరంజీవి కూడా ఛాన్స్ ఇచ్చే అవకాశం ఉంటుంది.



# చైతూ ఇంత కాన్ఫిడెంట్ గా మొదటి సారి..!

నాగ చైతన్య తన గత చిత్రాల ప్రమోషన్స్ చూస్తే చాలా తక్కువగా కనిపిస్తూ ఉంటాడు. 'కస్టడీ' సినిమా తర్వాత గ్యాప్ తీసుకున్న నాగ చైతన్య 'తండేల్' సినిమాతో రేపు రాబోతున్నారు. గత ఏడాది ఒక్క సినిమా విడుదల చేయలేక పోయిన నాగ చైతన్య ఈ సినిమాతో ఆ గ్యాప్‌ను ఫిల్ చేసే విధంగా హిట్ కొట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. 2021లో లవ్ స్టోరీ సినిమాతో సక్సెస్ దక్కించుకున్న నాగ చైతన్య మళ్లీ ఇప్పటి వరకు హిట్ కొట్టలేక పోయాడు. లవ్ స్టోరీ సినిమాలో నాగ చైతన్యకు జోడీగా సాయి పల్లవి నటించింది. ఆ సినిమా తర్వాత మళ్లీ వీరి కాంబోలో రాబోతున్న సినిమా కావడంతో పాటు, కార్తికేయ 2 సినిమాతో సూపర్ హిట్ దక్కించుకున్న దర్శకుడు చందు మొండేటి దర్శకత్వంలో రూపొందడంతో 'తండేల్' సినిమాకి పాజిటివ్ బజ్ క్రియేట్ అయ్యింది. 'లైలా' ట్రైలర్ అదిరింది నాగ చైతన్య తన గత చిత్రాల ప్రమోషన్స్ చూస్తే చాలా తక్కువగా కనిపిస్తూ ఉంటాడు. ఒకటి రెండు ఇంటర్వ్యూలు, ఒకటి రెండు మీడియా సమావేశాలు, ఒక ఈవెంట్ మినహా పెద్దగా కనిపించరు. కానీ తండేల్ సినిమా కోసం నాగ చైతన్య చాలా దూరం వెళ్లారు. సినిమా ప్రారంభం కాకముందే శ్రీకాకుళం, వైజాగ్ వెళ్లి అక్కడి వారి జీవన శైలి తెలుసుకుని, వారిని చూసి చాలా విషయాలు నేర్చుకున్నారు. దాదాపు ఎనిమిది నెలల పాటు తండేల్ కోసం గ్రౌండ్ వర్క్ జరిగింది. కష్టపడి చేసిన సినిమాలపై కచ్చితంగా నమ్మకంగా ఉంటుంది. ఇప్పుడు ఆ నమ్మకమే నాగ చైతన్యలో కనిపిస్తుంది. ఆయన మాటలతో తన నమ్మకంను వ్యక్తం చేస్తున్నారు. సాధారణంగా నాగ చైతన్య తన సినిమాల గురించి భారీ హైప్ ఇచ్చే విధంగా ఆహా.. ఓహో అన్నట్లుగా మాట్లాడరు. కానీ తండేల్ విషయంలో మాత్రం ఆయన మాట్లాడుతున్న మాటలు ఎప్పటికప్పుడు చర్చనీయాంశం అవుతున్నాయి. తాజాగా ఆయన ఒక చిట్‌చాట్‌లో మాట్లాడుతూ సినిమా గ్యారెంటీగా హిట్ అవుతుంది, శ్రీకాకుళంలో సక్సెస్ మీట్‌ను నిర్వహిస్తామని చాలా ధీమాగా అన్నారు. చాలా తక్కువ మంది హీరోలు, తమ సినిమాపై ఎక్కువ నమ్మకం ఉన్న సమయంలో ఇలాంటి వ్యాఖ్యలు చేస్తూ ఉంటారు. సక్సెస్ మీట్‌లో కలుద్దాం అని మాట వరసకు అంటూ ఉంటారు. కానీ నాగ చైతన్య ఏకంగా శ్రీకాకుళంలో సక్సెస్ మీట్ అంటూ ప్లేస్‌ని సైతం ఖరారు చేసి ప్రకటించారు.నాగ చైతన్య కెరీర్‌లో ఎన్నో సినిమాలు చేశారు, అయితే ఇంత కాన్ఫిడెంట్‌గా ఉన్న సినిమా ఇదే అయ్యి ఉంటుందని అక్కినేని ఫ్యాన్స్ అంటున్నారు. ప్రతి సినిమా విషయంలోనూ హీరోలు నమ్మకంతో ఉంటారు. విడుదల సమయంలో కాస్త అటు ఇటు అయినా ఫలితం పాజిటివ్‌గా వస్తుందని అనుకుంటారు. కానీ తండేల్ విషయంలో నాగ చైతన్య ఆలోచన అస్సలు నెగటివ్ వైపు వెళ్లడం లేదని తెలుస్తోంది. ఆయన పెళ్లి తర్వాత చాలా పాజిటివ్ ఎనర్జిని మూట కట్టుకున్నట్లుగా ఉన్నారు. అందుకే వెళ్లిన ప్రతి చోట చాలా కాన్ఫడెంట్‌తో మాట్లాడుతూ ఉన్నారు. ఆ మధ్య ట్రైలర్ లాంచ్ కోసం వైజాగ్ వెళ్లిన సమయంలో కచ్చితంగా విజయం సాధిస్తుంది, మంచి వసూళ్లు ఇవ్వాలంటూ అక్కడి వారిని కోరిన విషయం తెల్సిందే. ఇంత నమ్మకంగా నాగ చైతన్య కనిపించడంతో అక్కినేని ఫ్యాన్స్‌తో పాటు అన్ని వర్గాల ప్రేక్షకులు తండేల్ కోసం వెయిట్ చేస్తున్నారు.





# అందాల ప్రగ్యా క్లోజప్ షో అదుర్స్

ఇండస్ట్రీలో ఎప్పటికప్పుడు ఆఫర్ల కోసం ఈ అమ్మడు ఎదురు చూడాల్సి వస్తుంది.

ఇండస్ట్రీలో అడుగు పెట్టి దశాబ్దకాలం అయినా ప్రగ్యా జైస్వాల్ సాలిడ్ స్టార్‌డంను దక్కించుకోవడంలో మాత్రం సఫలం కాలేదు. కొన్ని సినిమాలు సక్సెస్ అయినా ఈమెకి మాత్రం ఆ క్రెడిట్ దక్కలేదు. అఖండ, డాకు మహారాజ్ సినిమాల్లో నటించి సక్సెస్ దక్కించుకున్నా ప్రగ్యా జైస్వాల్ వెంట వెంటనే ఆఫర్లు మాత్రం దక్కించుకోలేక పోతుంది. ఇండస్ట్రీలో ఎప్పటికప్పుడు ఆఫర్ల కోసం ఈ అమ్మడు ఎదురు చూడాల్సి వస్తుంది. ఈ పదేళ్ల కాలంలో ఈ అమ్మడు చేసిన సినిమాలు చాలానే ఉన్నాయి, కొన్ని హిట్ అయితే ఎక్కువ శాతం నిరాశ పరిచాయి. అయినా ఇండస్ట్రీలో కొనసాగడానికి కారణం అందం అనడంలో సందేహం లేదు. 'లైలా' ట్రైలర్ అదిరింది ప్రగ్యా జైస్వాల్ తన అందమైన ఫోటో షూట్‌ను ఎప్పటికప్పుడు సోషల్ మీడియా ద్వారా షేర్ చేస్తూ ఉంటుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో దాదాపుగా మూడు మిలియన్ల ఫాలోవర్స్‌ను కలిగి ఉన్న ప్రగ్యా జైస్వాల్ రెగ్యులర్‌గా తన అందమైన ఫోటోలను పంచుకుంటూ ఉంటుంది. ఇంతటి అందమైన ప్రగ్యా జైస్వాల్‌కి ఎందుకు వరుసగా ఆఫర్లు రావడం లేదు, ఎందుకు ఇప్పటి వరకు సరైన బ్రేక్ దక్కలేదు అంటూ చాలా మంది కామెంట్స్ చేస్తూ ఉంటారు. కెరీర్ ఆరంభం నుంచి ఇప్పటి వరకు ప్రగ్యా తన అందంతో ఆఫర్లు దక్కించుకోవాల్సి వస్తుంది. నటన పరంగా కొన్ని సినిమాల్లో అవకాశం దక్కడంతో మెప్పించింది. అయినా నటిగా ఛాన్స్ దక్కడం లేదు. తాజాగా మరోసారి ఇన్‌స్టాగ్రామ్ ద్వారా తన అందమైన ఫోటో షూట్‌ను షేర్ చేసింది. ఈసారి అంతకు మించి అంటూ తన అందాల ఫోటోలను షేర్ చేయడం ద్వారా వైరల్ అవుతోంది. సింపుల్ ఔట్ ఫిట్‌లో మెడలో ఆభరణాలు ఏమీ లేకుండా క్లీవేజ్ షో చేస్తూ చూపు తిప్పుకోనివ్వకుండా అందంగా ఉన్న ప్రగ్యా జైస్వాల్ మరోసారి అందరి దృష్టిని తనవైపు తిప్పుకుంది. ఇలాంటి ఫోటోలను షేర్ చేయడంతో ఫిల్మ్ మేకర్స్ పిలిచి ఆఫర్లు ఇస్తున్నారు. కానీ అదృష్టం కలిసి రాకపోవడంతో ఆ సినిమాలు ఆకట్టుకోవడం లేదు, ఒక వేళ హిట్ అయినా ఈమెకు పెద్దగా గుర్తింపు రావడం లేదు. ప్రగ్యా జైస్వాల్ సినిమాల విషయానికి వస్తే ఈ ఏడాదిలో డాకు మహారాజ్‌తో మొదలు పెట్టింది. ఇదే ఏడాదిలో మరోసారి బాలకృష్ణతో అఖండ 2 సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. అధికారికంగా ప్రకటన రావాల్సి ఉంది.


# వీడీ12 టైటిల్ అదేనా?

అయితే ఇప్పుడు వీడీ12 టైటిల్ టీజర్‌ను రివీల్ చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తోంది. రౌడీ హీరో విజయ్ దేవరకొండ కెరీర్ సాఫీగా సాగడం లేదు. ఏ సినిమా చేసినా భారీ హైప్ తో వచ్చి డిజాస్టర్లవుతున్నాయి. ఇంకా చెప్పాలంటే ట్యాక్సీవాలా సినిమా తర్వాత విజయ్ సాలిడ్ హిట్ అందుకున్నది లేదు. లైగర్, ఖుషి, ఫ్యామిలీ స్టార్ సినిమాలన్నీ ఫ్లాపులుగానే మిగిలాయి. దీంతో ఇప్పుడు విజయ్ కు అర్జెంటుగా ఓ హిట్ అవసరం. ఈ నేపథ్యంలోనే జెర్సీ ఫేమ్ గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నాడు విజయ్ దేవరకొండ. విజయ్ కెరీర్లో 12వ మూవీగా ఈ సినిమా తెరకెక్కుతుంది. సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ లో నిర్మాత నాగవంశీ ఈ సినిమాను భారీ బడ్జెట్ తో రూపొందిస్తున్నాడు. ఈ కాంబినేషన్ పై మొదటి నుంచి మంచి అంచనాలే ఉన్నాయి. 'లైలా' ట్రైలర్ అదిరింది వాస్తవానికి ఈ సినిమా షూటింగ్ ఎప్పుడో మొదలైంది. మధ్యలో ఫ్యామిలీ స్టార్ సినిమా కారణంగా ఈ సినిమాకు బ్రేక్ ఇచ్చి విజయ్ ముందు ఆ సినిమాను పూర్తి చేశాడు. లేకపోతే షూటింగ్ పూర్తి చేసుకుని ఈ పాటికే వీడీ12 రిలీజ్ కూడా అయుండేది. షూటింగ్ మొదలై ఇంత కాలమవుతున్నా ఈ సినిమా టైటిల్ ను ఇప్పటివరకు మేకర్స్ రివీల్ చేయలేదు. అయితే ఇప్పుడు వీడీ12 టైటిల్ టీజర్‌ను రివీల్ చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తోంది. ఆల్రెడీ దానికి సంబంధించిన వర్క్ పూర్తైందని, ఇన్ని రోజులు అనిరుథ్ బీజీఎం వల్లే లేటైందని సమాచారం. ఇదిలా ఉంటే ఈ సినిమాకు 'సామ్రాజ్యం' అనే టైటిల్‌ను లాక్ చేసినట్టు రూమర్లు వినిపిస్తున్నాయి. అందులో నిజమెంతన్నది తెలియాల్సి ఉంది. ఈ సినిమా తర్వాత విజయ్ దేవరకొండ, తనకు ట్యాక్సీవాలా సినిమాతో మంచి హిట్ ఇచ్చిన రాహుల్ సాంకృత్యాన్ తో సినిమాను చేయనున్నాడు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించనున్న ఆ సినిమాలో నేషనల్ క్రష్ రష్మిక మందన్నా హీరోయిన్ గా నటిస్తుండగా, ఇప్పటికే ఆ సినిమాకు సంబంధించిన సెట్ వర్క్ మొదలైంది.

# గెట్ రెడీ.. త్వరలో '5' టాలీవుడ్ బిగ్ అనౌన్స్మెంట్స్!!



ఇప్పటికే ఆ పనుల్లో బిజీగా ఉన్నారట. మరి ఏ హీరో సినిమా నుంచి ఎలాంటి అప్డేట్ రానుందో ఓసారి తెలుసుకుందాం. టాలీవుడ్ లో ప్రస్తుతం సెట్స్ పై అనేక సినిమాలు ఉన్న విషయం తెలిసిందే. స్టార్ హీరోల నుంచి చిన్న కథానాయకుల వరకు అనేక మంది నటుల చిత్రాలు రూపొందుతున్నాయి. త్వరలోనే అవన్నీ ప్రేక్షకుల ముందుకు రానున్నాయి. అయితే రిలీజ్ కు ముందు మేకర్స్.. రకరకాల అప్డేట్స్ తో సందడి చేయడం కామనే. ఇప్పుడు ఏప్రిల్ నెలలో ఐదు ఇంట్రెస్టింగ్ అప్డేట్స్ రానున్నట్లు తెలుస్తోంది. బడా హీరోల సినిమాల మేకర్స్.. తమ బిగ్ అప్డేట్స్ తో ఓ రేంజ్ లో సందడి చేసేందుకు సిద్ధమవుతున్నారని సమాచారం. ఇప్పటికే ఆ పనుల్లో బిజీగా ఉన్నారట. మరి ఏ హీరో సినిమా నుంచి ఎలాంటి అప్డేట్ రానుందో ఓసారి తెలుసుకుందాం. రామ్ చరణ్, బుచ్చి బాబు కాంబోలో పెద్ది మూవీ రూపొందుతున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుగుతుండగా.. ఏప్రిల్ 6వ తేదీన గ్లింప్స్ ను రిలీజ్ చేస్తున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఇప్పటికే ఫస్ట్ లుక్ రిలీజ్ అవ్వగా.. సినిమా నుంచి వీడియో గ్లింప్స్ రానుండడంతో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఆ తర్వాత పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, మారుతి కాంబినేషన్ లో రెడీ అవుతున్న రాజా సాబ్ నుంచి అప్డేట్ రానున్నట్లు తెలుస్తోంది. సినిమా టీజర్ ను ఏప్రిల్ లో రిలీజ్ చేయనున్నారని సమాచారం. త్వరలోనే మేకర్స్ అందుకు సంబంధించిన అనౌన్స్మెంట్ ఇవ్వనున్నారని టాక్. ఇప్పటికే సినిమాపై మంచి అంచనాలు ఉన్నాయి. ఇక ఐకాన్ స్టార్ అల్లు అర్జున్.. పుష్ప-2తో బ్లాక్ బస్టర్ హిట్ అందుకోగా ఆయన నెక్స్ట్ ప్రాజెక్ట్ అనౌన్స్మెంట్ ఇంకా రాలేదు. ఇప్పుడు బన్నీ బర్త్ డే ఏప్రిల్ 8వ తేదీన ప్రకటన రానుందని సమాచారం. ఆ సినిమాకు అట్లీ దర్శకత్వం వహించనున్నారు. మహేష్- రాజమౌళి మూవీ అప్డేట్ కూడా ఏప్రిల్ లో ఉంటుందని టాక్ వినిపిస్తోంది. కొద్ది రోజుల క్రితం షూటింగ్ స్టార్ట్ అవ్వగా.. త్వరలోనే జక్కన్న ప్రెస్ మీట్ ను పెట్టనున్నారని తెలుస్తోంది. ఆ తర్వాత పవన్ కళ్యాణ్ చేతిలో ఉన్న హరిహర వీరమల్లు మూవీ టీజర్ లేదా ట్రైలర్ వస్తుందని ప్రచారం జరుగుతోంది. శ్రీరామ నవమి సందర్భంగా అనౌన్స్మెంట్ ఇవ్వనున్నారని సమాచారం. మొత్తానికి ఏప్రిల్ లో ఐదుగురు బడా హీరోల మూవీ అప్డేట్స్ రానున్నాయన్నమాట. మరి చూడాలి ఏం జరుగుతుందో..




Prajajwala Telugu Daily : Printer, Publisher and Owned by APPIKONDA BHAVANI ,[LATE] A.BHASKAR RAO,
Head Office: Vizag, T.S.Branch Office Address: plot no: 204, Road No:7 venus Rocks Heights, Devendra Nagar-Gajularamaram Quthbullapur, Hyderabad- 500055: prajajwalate-